


# హైదరాబాద్ వార్త



అదృశ్యమైన భవాని ఆమె ఇద్దరు కుమారులు (పాతచిత్రాలు)

3లో

## ఇద్దరు కుమారులతో తల్లి అదృశ్యం

నార్సింగి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : కుటుంబ గొడవల కారణంగా ఇద్దరు కుమారులతో మహిళ అదృశ్యమైంది.

# కల్తీలతో సుస్తీ

## ఆహార కల్తీతో.. రోగాలతో కుస్తీ

**ఇటీవల ఇద్దరు మిత్రులు మేడిపల్లిలోని ఒక రెస్టారెంట్‌కు వెళ్లి చికెన్ కర్రీ, రొట్టెలు ఆర్డర్ చేశారు. కొద్దిసేపటి తర్వాత వెయిటర్ వాటిని తీసుకొచ్చాడు. అది తింటుంటే కుళ్లిన వాసన వచ్చింది. ఇదేంటని అడిగితే స్పందన లేదు. అధికారులకు ఫిర్యాదు చేద్దామంటే ఎవరికి చెప్పాలో అవగాహన బోర్డులు లేవు. తిని రోగాలు తెచ్చుకోవడం కంటే తినకుండా బిల్లు చెల్లించడం బెటర్ అని వచ్చేశారు. ఇది నగర శివారు ప్రాంతాల్లోనే కాదు.. రాష్ట్ర రాజధాని గ్రేటర్ హైదరాబాద్‌లో పలు రెస్టారెంట్లలో ఇదే పరిస్థితి కనిపిస్తుంది.**

తనిఖీలు లేకపోవడంతో ఎవరూ పట్టించుకోవడం లేదు. గతంలో జరిగిన తనిఖీ సమయంలో కుళ్లిన ఆహార పదార్థాలు, లేబుల్ లేని తిను బండారాలు తయారు ప్రదేశాలను గుర్తించి తనిఖీచేపట్టారు. కుళ్లిన ఆహార పదార్థాలతోపాటు తయారు చేసే ప్రదేశం అధ్వాన్నంగా ఉండడం చూసి నివ్వెరపోయారు. మారుతున్న జీవన శైలిలో భాగంగా తినే ఆహారంలో అనేక మార్పులొచ్చాయి. భుజించే ఆహారంలో కల్తీ పెరుగుతుండడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అడ్డుకునే వారు లేదు.

హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : నగరంలో ఆహార రంగం అతిపెద్దది. చిన్నవి పెద్దవి కలిసి సుమారు 25వేల వరకు ఉంటాయి. నగరంలో బిర్యానీ, మాంసాహారం ప్రపంచ వ్యాప్తంగా పేరు గాంచాయి. వేలాదిగా ఉన్న హోటళ్లలో రోజు లక్షలాది మంది భుజిస్తుంటారు. జిహెచ్ఎంసి పరిధిలోని 22 మంది ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు వారంలో 5 రోజులపాటైనా హోటళ్లు, మిఠాయి షాపులు, బేకరీలను తనిఖీలు చేసి ఆహార నాణ్యత పరిశీలించాల్సి ఉంటుంది. కానీ వారు కార్యాలయాల నుంచి కదలడం లేదన్న ఫిర్యాదులున్నాయి.

నగరంలో ఆహార కల్తీ ఆందోళన కలిగిస్తోంది. జిహెచ్ఎంసి ఆరోగ్య విభాగం మామూళ్ల మత్తులో మునిగిపోవడంతో చివరకు చిన్నారులు తాగే పాలు, తినే చాక్లెట్ల నుంచి ఆహార పదార్థాల వరకు కల్తీ అధికమైంది. చాలా హోటళ్లలో కుళ్లిన మాంసం, పాడైన వస్తువులతో వండి వారుస్తున్నారు. తనిఖీలు లేకపోవడంతో లక్షలాది మంది నాణ్యత లేని ఆహారాన్నే తినాల్సి వస్తోంది. బల్దియా పరిధిలో సుమారు 22 మంది ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నా చాలా మంది ప్రధాన కార్యాలయాన్ని వదిలి క్షేత్రస్థాయికి రావడం లేదనే విమర్శలు ఉన్నాయి. చిన్న హోటల్ నుంచి మొదలుకొని రెస్టారెంట్ల వరకు ఆహారం కల్తీ జరుగుతుంది. వంటల్లో నాణ్యమైనా మంచి నూనె వాడడం లేదు. కొన్నిసార్లు వాడిన నూనెను పదేపదే వాడడంతో విష పదార్థాలు తయారవుతున్నాయి. తాజా కూరగాయలతో వంటలు చేయకపోవడం, బిర్యానీల్లో ఆకర్షించేలా రంగులను వాడుతున్నారు. నూడుల్స్ రుచిగా ఉండేలా కొన్ని పదార్థాలు కలుపుతుంటారు. ప్రతి ఆహార పదార్థాల్లో కల్తీ చేసి విక్రయిస్తుంటారు. జాగ్రత్తగా గమనించి కొనుగోలు చేయాలి. క్షేత్రస్థాయిలో నాసిరకం పదార్థాలు విక్రయిస్తున్నా పరిశీలించాల్సిన అధికారులు కానరావడం లేదు. నిబంధనల ప్రకారం ప్రతి వస్తువుపై లేబుల్ ఉంచాలి. తయారీ తేదీ, అందులో కలిపే వస్తువులు, గడువు వివరాలు ఉండాలి. మార్కెట్లలో పలు రకాల అప్పాలు, పచ్చళ్లు, చిప్స్, కారం, బందో, పాపుడాలు, అప్పడాలు, పచ్చళ్లు, చిన్న పిల్లలు తినే ప్యాకెట్లు అనుమతులు లేకుండానే తయారు చేస్తున్నారు. శివారు ప్రాంత జిల్లాల వారీగా ఆహార కల్తీ నిరోధక శాఖలను ఏర్పాట చేశారు. జిల్లాకు ఒక గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఫుడ్ సేఫ్టీ అధికారిని నియమించారు. అధికారులు ఆహార భద్రత, పరి రక్షణ, ప్రమాణాలను పర్యవేక్షించాలి. వీరికి సహాయకులుగా జూనియర్ అసిస్టెంట్, ఇద్దరు ఆఫీస్ సబార్డినేటర్లను నియమించారు. అయినా వీరి పర్యవేక్షణ, తనిఖీలు, కేసుల నమోదులు కనిపించడంలేదు.

**కఠిన శిక్షలు..** పరిరక్షణ లేని ఆహారాన్ని ఎవరు తయారు చేసినా, అమ్మినా, నిల్వ చేసినా, సరఫరా చేసినా ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ యాక్ట్ 2006 చట్టం ద్వారా శిక్షతోపాటు జరిమానా విధిస్తారు. అనుమతిలేకుండా విక్రయిస్తే ఆరు నెలల జైలు, రూ.లక్ష వరకు జరిమానా వేస్తారు. ఆరోగ్యానికి హానికరంగా ఉంటే ఏడాది జైలు శిక్ష రూ.3లక్షల వరకు జరిమాన ఉంటుంది. తీవ్ర అనారోగ్యానికి గురి చేసే ఆహార పదార్థలైతే ఆరు నెలల జైలు శిక్ష రూ.5లక్షల వరకు జరిమానా వేస్తారు. మృతికి కల్తీ ఆహారం కారణమైతే జీవిత ఖైదు, రూ.10లక్షల వరకు జరిమానా విధించే అవకాశాలు ఉన్నాయి.

**వ్యాధులకు మూలం..** నాణ్యతను అసలు పట్టించుకోవడం లేదు. మాంసాహార వంటకాలకు రంగు తెప్పించేందుకు నిషేధిత టర్‌ట్రాజైన్ అనే సింథటిక్ రసాయానాన్ని కలుపుతున్నారు. అలాగే యూరియాతో పాలు తయారు చేస్తున్న వైనం వెలుగులోకి వచ్చాయి. అయినా నగర ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు దీన్ని పరిగణనలోకి తీసుకోలేదు. మిఠాయిల్లోనూ నాణ్యత ఉండడంలేదని గతంలో ఫిర్యా దులు, తనిఖీల్లో వెలుగులోకి వచ్చాయి. నాసిరకం వంట నూనెలు తయారవుతున్నాయి. అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారి వెలుగులోకి వచ్చినా పూర్తిగా నియంత్రించలేక పోతున్నారు. జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు కనీస సమీక్ష చేయడం లేదు. బయటి ఆహారం తినడంలో చాలా రోగాలు వచ్చే అవకాశముంది. వీలైనంత వరకు తగ్గించుకుంటే మంచిది. ప్రస్తుతం చాలా మంది ఆర్డర్ పెట్టి ఫుడ్ ఇంటికి తెప్పించుకుంటున్నారు. వారు ప్రమాదకరమైన కవర్లలో ప్యాకింగ్ చేస్తున్నారు. మంచి నూనె వాడకపోవడం, వాడినా నూనెనే మళ్లీ వాడడంతో కడుపు నొప్పి వాంతులు, విరేచనాలు, బరువు పెరగడం, అజీర్ణం, బీపీ, మధుమేహం, శరీరంలో రోగనిరోధకశక్తి తగ్గిపోవడం, కాలేయ సంబంధిత వ్యాధులు వస్తాయి. తర్వాత అది పచ్చకామెర్లకు దారి తీసి క్యాన్సర్ కూడా రావచ్చు. కవర్లలో టీ, కూరలు, బిర్యానీ పార్సిల్ తీసుకుపోతుంటారు. ఇది అత్యంత ప్రమాదకరం. క్యాన్సర్ వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయని వైద్యులు పేర్కొంటున్నారు.



## స్వచ్ఛత అంటే ఇదేనా..?

- అధ్వాన్నపు పారిశుధ్యంతో ప్రజల అవస్థలు
- ఎంహెచ్ఓల పర్యవేక్షణేది..?



కూకట్‌పల్లిలో రోడ్లపై చెత్తా చెదారాలు

కూకట్‌పల్లి జోన్ ప్రతినిధి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: కూకట్‌పల్లి జోన్ పరిధిలోని కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, గాజులరామారం (24,25,26 )సర్కిళ్ళలో పారిశుద్యం నానాటికి అధ్వాన్నంగా తయారవుతోంది. కొందరు డిప్యూటీ కమిషనర్లతోపాటు ఏఎంహెచ్ఓలు పారిశుద్య సమస్యలను పట్టించుకోకుండా కార్యాలయాలకే పరిమితమయ్యారనే ఆరోపణలు వస్తున్నాయి. కాలనీలు, బస్తీలతోపాటు రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చెత్తా,చెదారాలు పేరకుపోతున్నాయంటే అధికారులు ఏ మాత్రం స్వచ్ఛతపై దృష్టిసారించడంలేదని అర్థమవుతుంది. దీంతో పారిశుద్యం అంతకంతకు దిగజారుతోంది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పారిశుద్య సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పారిశుద్యం మెరుగయ్యేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు కాగితాల్లోకి పేర్కొంటున్నప్పటికీ వాస్తవంగా అమలు కావడంలేదు. పారిశుద్యం పనుల నిర్వహణ కోసం కోట్లాదిరూపాయల్ని వెచ్చిస్తున్నప్పటికీ కొందరు అధికారులు ఈ పనుల నిర్వహణని గాలికి వదిలేసి నెలవారీ మామూళ్ళకే పరిమితం కావడంతో రోడ్లపై చెత్త, చెదారాలు పేరుకుపోతుండడంతో దుర్గంధం వ్యాపిస్తోంది. బస్తీలు, కాలనీలు రోడ్లపక్కన చెత్తా, చెదారాలు పేరకుకుపోవడం వల్ల వస్తున్న దుర్గంధంతో తీవ్ర ఇబ్బందులకు గురికవావడమే కాకుండా రోగాల బారిన పడుతున్నారు. ఆయా ప్రాంతాల్లో నిత్యం జరుగుతున్న పారిశుద్యం పనుల నిర్వహణ ఏ విధంగా ఉంది. కార్మికులు విధులకు సక్రమంగా విధులకు హాజరవుతున్నారా అనే విషయంలో దృష్టించకపోవడంతో చాలా ప్రాంతాల్లో పారిశుద్య పనులు అంతంత మాత్రంగా జరుగుతుండడంతో రోడ్లపై చెత్తా, చెదారాలు పేరుకుపోతున్నాయి.

**చెత్త డంపింగ్ కేంద్రాలూ బస్తీలు, రోడ్లు..**



బస్తీలు, కాలనీలు, రోడ్లలో పారిశుద్యం పూర్తిగా లోపించింది. ఎక్కడ చూసినా చెత్త కుప్పలే దర్శనమిస్తునా న్నయి. అధికారులు పట్టించుకోకపోవడవడంతో చెత్తడంపింగ్ కేంద్రాలుగా మారుతున్నాయి. అనేక ప్రాంతాల్లోని నాలా పరివాహక ప్రాంతాల్లో దోమ లు వృద్ధిచెందుతున్నాయి. నాలాల్లో పేరుకుపోతున్న చెత్తా, చెదా రాలతో అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. తీవ్ర దుర్గంధ తోపాటు దోమల వృద్ధితో ప్రజలు పడరాని పాట్లు పడు తున్నారు. అనేక ప్రాంతాల్లో చెత్త తరలింపు ఓ ప్రహసనంగా తయారైంది. ఒక్క మాటలో సిబ్బంది లేమి, చెత్తతరలింపు వాహా నాల కొరత, డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయకపోవడంతో పారిశుద్య సమస్యలు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. ప్రభుత్వం నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా కొందరు అధికారుల నిర్లక్ష్య వైఖరి, అవినీతి కారణంగా ప్రజలకు సౌకర్యాలు కల్పించ డంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పారిశుద్య నిర్వ హణకు కోట్లు ఖర్చుచేస్తున్నా బస్తీలు, కాలనీలతో పాటు రోడ్లపై చెత్త, చెదారాలు ఎందుకు పేరుకుపోతున్నాయో అధికారులే చెప్పాలి.



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న కెటిఆర్

## ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే కాంగ్రెస్‌ను బొంద పెడతాం

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

మల్కాజిగిరి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : మల్కాజిగిరి నియోజకవర్గం మల్కాజిగిరిలోని లక్ష్మీ సాయి గార్డెన్స్‌లో నిర్వహించిన మల్కాజిగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆత్మీయ సమ్మేళనం సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. కేటిఆర్ మాట్లాడుతూ...100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు పరుస్తామని చెప్పె గద్దెనెక్కిన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుంటే 101వ రోజు నుంచి బొంద తొవ్వడం మొదలు పెడదామన్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నాటినుండి కేసీఆర్ని బదనాం చేయడం తప్ప రేవంత్ రెడ్డి చేసే పని ఏమీ లేదన్నారు. మల్కాజిగిరి ముఖచిత్రాన్ని మార్చామని, చేసిన అభివృద్ధితో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజిగిరినుంచి అత్యధిక ఓటింగ్ చేసుకుంటూ మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థిని గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి మరణాన్ని తట్టుకోలేని తనయ ఆత్మహత్య



సరూర్‌నగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: కన్న తండ్రి మరణాన్ని తట్టుకోలేని ఓ కుమార్తె తీవ్ర మనస్థాపంతో జీవితంపై విరక్తి చెంది ఒంటిపై పెట్రోల్ పోసుకొని కాల్చుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాదకర సంఘటన హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్ పెక్టర్ కాశీవిశ్వనాథ్ కథనం ప్రకారం గుర్రంగూడ హనుమాన్ స్ట్రీట్‌లో నివాసం ఉంటున్న తుమ్మలోరి సంధ్యారాణి (33) తండ్రి కోటిరెడ్డి

మిగతా సిటీ 3వ పేజీలో

## రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో ఆటో చోరీ

అడ్డగుట్ట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: ఇంటి ముందు పార్కు చేసిన ఓ ఆటో రిక్షాను ఎత్తికెళ్లిన సంఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ అంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో నివాసం ఉంటున్న ఎర్రబెల్లి ఉపేందర్‌కు చెందిన ఏపి 10యు 7839 నెంబర్ గల ఆటోను గత నెల 29న రాత్రి బస్తీ ప్రధాన రోడ్డు మార్గంలో పార్కింగ్ చేసి ఇంటికి వెళ్ళారు. ఉదయం చూసే సరికి ఆటో రిక్షా కనబడకుండా పోయింది. ఆటోకోసం ఎక్కడ వెతికిన కనిపించకపోవడంతో బాధితుడు ఉపేందర్ తుకారాంగేట్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఈ కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## డ్రైవర్ నిర్లక్ష్యంలో రెడీమిక్స్ లారీ బీభత్సం



మెట్టుగూడ ప్రధాన రోడ్డుపై పడిపోయిన రెడిమిక్స్ లారీ

మెట్టుగూడ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: మెట్టుగూడ ప్రధాన రోడ్డులో రెడిమిక్స్ లారి ఆదివారం తెల్లవారు జామున బీభత్సం సృష్టించింది. అదృష్టావశాత్తు ఆ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మెట్టుగూడ ప్రధాన రోడ్డు రైల్వే ఆఫీసర్స్ క్లబ్ వద్ద నాచారంలో ఉన్న ప్లాంట్ నుంచి సికింద్రాబాద్ వైపుకు హైటెక్ సిటీ కన్‌స్ట్రక్షన్స్ సైట్‌కి లోడుతో వెళ్లుతున్న రెడి మిక్స్ లారీ ఉదయం 5.25 నిమిషాల సమయంలో వెళ్లుతుంది. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా అదుపుతప్పి రెడిమిక్స్ రాలీ డివైడర్‌ను ఢీకొట్టి ఫల్టీకొట్టింది. దీంతో లారి కిందపడిపోవడంతో భారి శబ్దం వచ్చింది. దీంతో డ్రైవర్ భయాందోళనకు గురై అక్కడి నుంచి పారిపోయాడు. సమాచారం అందుకున్న చిలకల గూడ ట్రాఫిక్ ఎస్సై శ్రీధర్ శేఖర్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేయడంతో పాటు క్రైన్ సహాయంతో లారీని పక్కకు తొలగించారు. అదేవిదంగా చిలుకలగూడ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని అడ్మిన్ ఎస్సై బాలరాజు పేర్కొన్నారు.

## ఎంఎంటీఎస్ రైళ్లు రద్దు

**మౌలాలి-సనత్‌నగర్ స్టేషన్ల మధ్య**

**నాన్-ఇంటర్ లాకింగ్ పనులతో**

**నిలిచిన 23 ఎంఎంటీఎస్ రైల్ సర్వీసులు**



హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : ఎంఎంటీఎస్ రైళ్లలో ప్రయాణించే వారికి రైల్వే అధికారులు అలర్ట్ జారీ చేశారు. 23 ఎంఎంటీఎస్ రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. మౌలాలి-సనత్‌నగర్ స్టేషన్ల మధ్య నాన్-ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా జంటనగరాల్లో తిరిగే ఎంఎంటీఎస్ రైల్ సర్వీసులను రద్దు చేసినట్లు తెలిపారు. దీంతో నిత్యం నగర ప్రజలకు అందుబాటులో ఉండే ఎంఎంటీఎస్ సేవలు నిలిచిపోనున్నాయి. ఈ మేరకు రైల్వే అధికారులు మొత్తం 23 ఎంఎంటీఎస్ రైళ్లను రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. ఎంఎంటీఎస్ ఫేజ్-2 మరమ్మతుల కారణంగా ఎంఎంటీఎస్ సర్వీసులతో పాటు పలు రైళ్లను రద్దు చేసినట్లు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు తెలిపారు. అయితే తాజాగా మౌలాలి-సనత్‌నగర్ మధ్య నాన్ ఇంటర్‌లాకింగ్ పనులు చురుకుగా సాగుతున్నాయి. ఆదివారం నుంచి ఈ నెల 11 వరకు 23 ఎంఎంటీఎస్ రైళ్లతోపాటు మొత్తం 51 రైళ్లను రద్దు చేసినట్లు అధికారులు ప్రకటన విడుదల చేశారు. టైమ్ టేబుల్ చార్ట్ మేరకు ఈనెల 9 వరకు మూడు ఎంఎంటీఎస్ రైళ్లు, 10 వరకు మరో రెండు, ఈ నెల 11 వరకు 18 ఎంఎంటీఎస్ రైళ్లు రద్దు చేసినట్లు తెలిపారు. అదే విధంగా మౌలాలి-అమ్ముగూడ-సనత్‌నగర్ మార్గంలో నడిచే హైదరాబాద్-సిర్పూర్-కాగజ్‌నగర్, వికారాబాద్-గుంటూరు, రాయపల్లె-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను షెడ్యూల్ ప్రకారం నిలిపివేయనున్నారు.

**మార్చిలో అందుబాటులో చర్లపల్లి టెర్మినల్..** చర్లపల్లిలో నిర్మిస్తున్న రైల్వే టెర్మినల్‌ను ఈ ఏడాది మార్చి నెలాఖరు నాటికి సిద్ధం చేస్తామని దక్షిణ మధ్య రైల్వే జిఎం తెలిపారు. ఎంఎంటీఎస్ రెండో దశలో భాగంగా సనత్‌నగర్-మౌలాలి మధ్య రెండో లైను కూడా పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుందన్నారు. దీంతో సికింద్రాబాద్ స్టేషన్‌ను దాటుకుని కొన్ని రైళ్లను నడిపే అవకాశం ఉంటుందని వివరించారు.



క్రీడాకారులతో మాట్లాడుతున్న కాలేరు వెంకటేష్

## త్వరలో బ్యాడ్మింటన్ కోర్టు ప్రారంభం

### అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: బాగ్‌అంబర్‌పేట సిఇ కాలనీలో నిర్మిస్తున్న ఓపెన్ బ్యాడ్మింటన్ కోర్టు త్వరలో అందుబాటులోకి వస్తుందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ చెప్పారు. ఈ మేరకు ఆదివారం బ్యాడ్మింటన్ కోర్టును ఆయన సందర్శించి పనుల పురోగతిపై అధికారులతో చర్చించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు చంద్రమోహన్, కరణ్‌రావు, సతీష్‌రావు, సునీల్‌రెడ్డి, జిఎస్ రావు, జ్యోతి కిరణ్, విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

**లక్కీడ్రా పేరిట ఘరానా మోసం**

3లో

**కరెంట్ కోతలు!**

తరచూ విద్యుత్ కట్ చేస్తున్న సిబ్బంది.. 2లో

**నర్సు ఆత్మహత్య.. చికిత్స పొందుతూ మృతి**

2లో

## దివ్యాంగులకు సేవలు అందించడం గొప్ప అవకాశం లాంటిది: మంత్రి పొన్నం



దివ్యాంగురాలిని పరామర్శిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

సైఫాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: ఉదయ్‌పూర్‌లోని నారాయణ్ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో ఆదివారం కింగ్‌కోఠిలోని ఈడెన్ గార్డెన్‌లో దివ్యాంగులకు ఉచిత ఆపరేషన్‌కు ఎంపిక, కృతిమ అవయవాలు, కాలిపర్ కొలత శిబిరం నిర్వహణ కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. ఈ శిబిరాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వికలాంగుల విభాగంలో నారాయణ్ సేవా సంస్థాన్ చేస్తున్న కృషిని కొనియాడారు. ప్రమాదాలు, అనారోగ్యం కారణంగా ఆనేక మంది వికలాంగులుగా మారుతున్నారని, వారిని ఈ శిభిరంలో కలవడం వల్ల తన హృదయం తీవ్రంగా కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దివ్యాంగులకు సేవలు చేయడం వారిని స్వావాలంబనంగా మార్చడం ఒక అద్భుతమైన సేవ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థాన్ డైరెక్టర్, ట్రస్టీ దేవేంద్ర చౌబిసా, ప్రభాకర్, డిప్యూటి సిఎం సతిమణి నందిని మల్లు నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఉత్తమ్ దమరాణి స్వాగతోపన్యాసం చేయగా హైదరాబాద్ శాఖ కో-ఆర్డినేటర్ అల్కాచౌదరి గత 39 సంవత్సరాలుగా దివ్యాంగులకు చేస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో జస్మత్‌భాయ్ పటేల్, రిద్దేష్ జాగ్గీర్దార్, మహేంద్రసింగ్ పాల్గొనగా ఈ శిభిరాన్ని నిర్వహించిన సంస్థాన్ వ్యవస్థాపకుడు, పద్మ శ్రీ అవార్డు గ్రహీత ప్రశాంత్ అగర్వాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిభిరంలో 1500 మంది దివ్యాంగులు పాల్గొన్నారు. ఆపెరేషన్ కోసం 150 మందిని ఎంపిక చేయగా, 850 మందికి కృతిమ అవయవాల కోసం కాలిపర్ల కోసం కొలిచారు.

## గవర్నర్ పదవికి గౌరవం తీసుకువస్తా

### తిపుర గవర్నర్ ఎన్ ఇంద్రసేనారెడ్డి



త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డిని జ్ఞాపికతో సత్కరిస్తున్న భారత్ విద్యాసంస్థ చైర్మన్ సిహెచ్ వేణుగోపాల్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: అందరి ఆదరాభిమానులు, అందించిన ప్రోత్సాహంతోనే తాను గవర్నర్ అయ్యానని త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి అన్నారు. గవర్నర్ పదవికి గౌరవం తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. భారత్ విద్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.వేణు గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నారాయణ గూడలోని భారత్ కళాశాల ప్రాంగణంలో ఎన్.ఇంద్ర సేనారెడ్డి అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను 8వ తరగతిలోనే ఆర్ఎస్ఎస్‌తో పరిచయం జరిగిందని, అప్పటి నుంచి ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలతో బిజెపిలో పనిచేస్తూ వచ్చానని తెలిపారు.

మిగతా సిటీ 3వ పేజీలో



మాదాపూర్ హైటెక్స్‌లో జరిగిన వరల్డ్ కేన్సర్ డే సందర్భంగా వాక్‌లో పాల్గొన్న ఉద్యోగులు

### మహిళలు న్యాయవాద వృత్తితో పాటు

## క్రీడల్లో పాల్గొనడం అభినందనీయం

### జెడ్జీ స్వప్న, కార్పొరేటర్ దీపిక



క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న మహిళా అడ్వకేట్లకు ప్రశంసపత్రాలను అందజేస్తున్న జెడ్జీలు స్వప్న, ఆశాలత, కల్పన, కార్పొరేటర్ కొంతం దీపిక

అడ్డగుట్ట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: మహిళలు న్యాయవాధ వృత్తిలో పాల్గొనడంతో పాటు వివిధ క్రీడాపోటీల్లో ప్రతిభకబర్చడం అభినందనీయంవని సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టు 3 వ సీనియర్ జెడ్జీ కె.స్వప్న, 20వ ఏసీఎం ఆశాలత, కల్పన, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపికలు తెలిపారు. జూలూరి రమాదేవి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్స్, బార్ అసోసియేషన్ ఆర్గనైజర్ జూలూరి సుశీల్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం మారేడ్‌పల్లి షెనాయ్ ప్లే గ్రౌండ్‌లో మహిళా న్యాయవాధులకు నిర్వహించిన క్రీడా పోటీల వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. మహిళలు తమ పిల్లల భాగోగులను చూసుకోవడంతో న్యాయవాధ వృత్తిలో పాల్గొని ఎంతో మందికి సేవలు అందిస్తున్న మహిళలు క్రికెట్ పోటీలో్ల కూడా పాల్గొనడం సంతోష కరమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్, బార్ కౌన్సిల్ మెంబర్ భుజంగరాజు, సికింద్రాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి ఆసరాజు, ఉపాధ్యక్షులు దానేశ్వర్ రావ్, మందాకిని, విశాల్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో నాలుగు జట్లు పాల్గొన్నగా ఐపిసి జట్టు ప్రధమ స్థానం, సి.ఆర్.పిసీ జట్టు ద్వితీయ స్థానం లో నిలిచాయి. మహిళా న్యాయవాధ క్రికెట్ క్రీడాకారులకు బహుమతులు, ప్రశంసపత్రాలు అందజేశారు.

## క్రీడాకారులను ప్రోత్సహించాలి: మల్క కొమురయ్య




క్రికెట్ విజేతలకు రూ.50 వేలతో పాటు ట్రోఫీని అందజేస్తున్న బిజెపి నేత మల్క కొమురయ్య తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ఎదిగేందుకు పోటీ పడాలని, అటువంటి వారికి ఎల్లప్పుడు తమ సహాయ సహకారాలు ఉంటాయని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పల్లవి మోడల్ విద్యా సంస్థల చైర్మన్,బిజెపి రాష్ట్ర నాయకులు మల్క కొమురయ్య తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రవేశపెట్టిన ఖేలో ఇండియా క్విట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా మూడు రోజుల పాటు కుత్భుల్లాపూర్‌లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్స్‌లో పాల్గొన్న క్రీడాకారులకు, ఆదివారం మహేంద్రహిల్స్‌లోని తన కార్యాలయంలో విజేతలకు రూ.50 వేలతో పాటు ట్రోఫీని అందజేశారు. అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన విజేతలకు రూ.20 వేలతో పాటు ట్రోఫీని, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఖేలో ఇండియాను ముందుకు తీసుకెళ్లి క్రీడలపై ప్రోత్సాహాన్ని అందిస్తున్నారన్నారు. ప్రధాని ఆదేశాల మేరకు మల్కాజిగిరి పార్లమెంట్‌లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లోక్రీడా పోటీలు నిర్వహించి తగిన ప్రోత్సాహాన్ని అందిస్తామన్నారు.

## సాహితీ కళా సామాజిక సేవారంగ ప్రముఖులకు హానరరీ డాక్టరేట్ అవార్డుల ప్రదానం

నాంపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : ఆలూరి కల్చరల్ సోషల్ ఆర్గనైజేషన్, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో 10వ తేదీ బుధవారం హరివిల్లు కవితా సంపుటి ఆవిష్కరణ, సినీగానలహరి, పలు సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ నిర్వహణలో సాహితీ, కళా, సామాజిక సేవారంగాల్లో విశేష సేవలందిస్తున్న ప్రముఖులకు హానరరీ డాక్టరేట్ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు ఆలూరి విల్సన్ మీడియాకు తెలిపారు. ప్రతిభావంతులు, కళాకారులు, సంఘ సేవకులు అవార్డుల కోసం సంస్థను 6 ఫిబ్రవరిలోగా సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యుడు, బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, విశిష్ట అతిథులుగా పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, శతచిత్రాల నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, మాజీ ఎంపి డా. సముద్రాల వేణుగోపాలాచారి, ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ, మౌనశ్రీ మల్లిక్, మాణిక్, ప్రీతినిగమ్, నగేష్, డా. నాళేశ్వరంశంకరం, డా. ఏనుగు నరసింహారెడ్డి, డా. అమ్మంగి వేణుగోపాల్ తదితరులు పాల్గొని అవార్డులను అందజేస్తారని విల్సన్ వివరించారు.

## విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ప్రిన్సిపల్



ప్రగతి కళాశాల పూర్వ ప్రిన్సిపల్ ఎన్.టి.వేదాచలం చిత్రపటానికి నివాళ్లు

గన్‌ఫౌండ్రి, ఫిబ్రవరి 4ప్రభాతవార్త: ప్రగతి మహా విద్యాలయ పూర్వ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.టి వేదాచలం చిత్రపటానికి పూర్వ విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఆదివారం కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన శ్రద్ధాంజలి కార్యక్రమంలో నగరంలోనే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి పూర్వ విద్యార్థులు తరలి వచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతి కళాశాల ప్రిన్సిపల్‌గా విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దేవికా బట్నాగర్,సీనియర్ జర్నలిస్టు గొరిగె రమేష్,శ్రీనివాస్,బంగారు సుధీర్‌కుమార్,గడ్డంశ్రీనివాస్ యాదవ్,శ్రీనివాస్, సంజీవ్ మిశ్రా, ప్రకాష్‌గుప్త,శ్యామ్‌యాదవ్,రాకేష్‌అగర్వాల్,ప్రొఫెసర్లు మోహన్‌నాయుడు,చలపతి, విశ్వనాథం, చెన్నప్ప,వెంకట్‌రామయ్య,డాక్టర్ విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

## నర్సు ఆత్మహత్య.. చికిత్స పొందుతూ మృతి

బేగంపేట ఫిబ్రవరి 4,ప్రభాతవార్త : బేగంపేట కిమ్స్, సన్‌షైన్ ఆస్పత్రిలో నర్సుగా విధులు నిర్వహిస్తున్న యువతి ఆత్మహత్యకు ప్రయత్నించి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.అందిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం గుంటూరు కు చెందిన ఎన్.రాణి(28) గడచిన మూడు సంవత్సరాలుగా కిమ్స్,సన్‌షైన్ ఆస్పత్రిలో నర్సుగా విధులు నిర్వహిస్తుంది.సింధి కాలనీలో ఉన్న తన హాస్టల్ గది లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించింది.ఇది గమనించిన ఆమె స్నేహితురాలు హారిత గది తలుపును బలంగా తెరిచి ఆమెను రక్షించింది.అయితే కిమ్స్‌సన్‌షైన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాణి ఆదివారం మృతి చెందింది.ఈ సంఘటనపై రాణి తండ్రి వెంకటస్వామి పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఆత్మహత్యకు గల కారణాలు పోలీసుల విచారణలో వెల్లడయ్యే అవకాశం ఉంది.

## తల్లిదండ్రులారా మీకు వందనం!



వివేకానంద నగర్ శ్రీసాయిచైతన్య పాఠశాలలో తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న విద్యార్థులు

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : చిన్ననాటి నుంచే విద్యార్థులు తల్లిదండ్రుల పట్ల ఉపాధ్యాయుల పట్ల గౌరవంగా నడుచుకోవాలని శ్రీసాయి చైతన్య పాఠశాల కరెస్పాండెంట్ ఎమ్.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వివేకానంద నగర్‌లోని శ్రీసాయి చైతన్య పాఠశాలలో 10వతరగతి విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు కాళ్ళు కడిగి పాదపూజ చేశారు. చదువుతో పాటు మన సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే విధంగా పండుగలు, గురువులను గౌరవించడం తల్లిదండ్రుల పట్ల గౌరవం మర్యాదలు అలవరుచుకునే విధంగా సత్ప్రవర్తనతో ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 10వతరగతి విద్యార్థులు రాబోయే పరిక్షల్లో ఉత్తీర్ణులుగా తీర్చి దిద్దేందుకు వారిని ఆశీర్వదించారు. పాఠశాల ప్రిన్సిపల్ సుజాత, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి : ప్రొఫెసర్ కోదండరాం



కోదండరాము ను సన్మానిస్తున్న ఆర్టీసీ మహిళా ఉద్యోగులు

మన్సూరాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : ఆర్టీసీ కార్మికులను కట్టు బానిసలుగా చూసినందుకే గత ప్రభుత్వం కుప్పకూలిందని, కార్మికుల హక్కులను కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నమ్మకం ఉందని ప్రొఫెసర్ కోదండరాం స్పష్టం చేశారు. ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర మహాసభ ఎల్బీనగర్లోని హిమగిరి ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కోదండరాం హాజరై మాట్లాడుతూ ఆర్టీసీ రంగంలో యూనియన్లను పునరుద్ధించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల హక్కుల కోసం కాకుండా ఆర్టీసీ ఆస్తుల కోసమే ప్రభుత్వంలో విలీనమని కెసిఆర్ డ్రామాలాడారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆర్టీసీలో పెండింగ్లో ఉన్న పిఆర్సి, డి ఎ, పిఎఫ్ వంటి నిధులను వెంటనే కార్మికులకు అందే విధంగా ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహాలక్ష్మి ఉచిత బస్సు మహిళలకు ఎంతో మేలు చేసిందని, దీనివలన గ్రామాల్లోని నిరుపేద మహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ పథకంతో ప్రజా రవాణా వ్యవస్థ పటిష్టపరిచే విధంగా ఉండడంతోపాటు ఆర్టీసీకి నూతన ఉత్తేజ మ్ చేకూరిందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆర్టీసీలో వెల్ఫేర్ కమిటీలను రద్దు చేయాలని ప్రధాన డిమాండ్ ను ప్రభుత్వంతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్మికులకు యూనియన్ అనేది ఒక ఆక్సిజన్ లాంటిదని అలాంటి యూనియన్లను తిరిగి ప్రవేశపెట్టే విధంగా ప్రభుత్వంతో మాట్లాడతానన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడు సిద్ధమేనని కార్మికులు సైతం సంఘటితంగా ఉండి సమస్యల పరిష్కారంలో ఐక్యంగా ఉండి చోరవ చూపాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు ప్రొఫెసర్ కోదండరాం ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అశ్వద్ధామ రెడ్డిని ఏకగ్రీవంగా కార్మికులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎన్ఆర్ చందర్, శంకర్ ,రాజలింగం ,వికె రెడ్డి ,ఎల్ఎస్ రెడ్డి, నిరంజన్, కౌసల్య ,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## కులగణనకు మోడీ అనుకూలంగా నిర్ణయం తీసుకోకపోతే ఉద్యమం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 4ప్రభాతవార్త కులగణన అంశంపై దేశం అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు త్వరలో వెలువరించే బీసీలకు అనుకూలంగా దేశంలో సామాజిక న్యాయం జరిగే విధంగా ఉంటుందని జాతీయ ఓబీసీ హక్కుల పరిరక్షణ ఫోరం అధ్యక్షుడు ఆళ్ళ రామకృష్ణ అన్నారు. ఆదివారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట సుప్రీంకోర్టులో అనుకూలంగా తీర్పు రావాలని ఆకాంక్షను వ్యక్తం చేస్తూ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అంశంపై తాను వేసిన కేసుపై త్వరలో తీర్పు వెలువడబోతోందన్నారు. కులగణనకు అనుకూలంగా మోదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో కులగణన సాధ్యం కాదని కేసులో సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారని, కానీ కులగణన చేసి రిజర్వేషన్‌లు పెంచడం సాధ్యమవుతుందనే విషయంలో బీహార్లో నితీష్‌కుమార్ ప్రభుత్వం, తేజస్వీ యాదవ్ ప్రభుత్వం నిరూపించారన్నారు. సామాజిక న్యాయానికి అడ్డంకులు సృష్టించకూడదని, బీసీలకు న్యాయం చేయాలని ఆళ్ళ రామకృష్ణ, ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన కమిటీ జాతీయ అధ్యక్షుడు జెర్రిపోతుల పరుశురామ్, ఆంధ్రప్రదేశ్ జెఎన్‌యు విద్యార్థి నేత సంపత్, దీపక్ కోరారు.

## సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్‌ను తక్షణమే అరెస్టు చేయాలి




సమావేశంలో మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్. చిత్రంలో బాధితుడు సి.యాదగిరి తదితరులు

సైఫాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: తమ పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు సి.యాదగిరిపైన దాడి చేసిన నాంపల్లి రైల్వే స్టేషన్ ఆర్‌పిఎఫ్ పోలీసులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ రైల్వే ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాధితుడు ఎఫ్‌సిఐ రిటైర్డ్ ఆఫీసర్ సి.యాదగిరి శనివారం సాయంత్రం తన స్కూటర్‌ను నాంపల్లి రైల్వే స్టేషన్ వద్ద పార్కింగ్ చేయడం జరిగిందని, దీన్ని గమనించిన సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ వచ్చి యాదగిరి చొక్కాపట్టుకుని దౌర్జన్యంగా దాడి చేసి అగౌరపరిచారని ఆరోపించారు. ఈ దాడిని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని, ఇందుకు బాధ్యులైన వారిమీద కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. పౌర సమాజం సీనియర్ సిటిజన్స్ పట్ల ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నక్కా దేవేందర్, ఎలిజాల ప్రవీణ్, పెండ్యాల సుచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ కోతలు!

### తరచూ విద్యుత్ కట్ చేస్తున్న సిబ్బంది



హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : నగరవ్యాప్తంగా కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. తరచూ కరెంట్ కోతలతో జనం సతమతం అవుతున్నారు. కోతలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. పలుచోట్ల అంతరాయానికి చెట్ల కొమ్మల తొలగింపు కారణమని చెబుతున్నారు. రాబోయే వేసవి కాలం దృష్ట్యా మరమ్మతుల పనుల్లో భాగంగా ప్రతి రోజూ 2 గంటల పాటు కోతలను అమలు చేస్తున్నారు. అయితే రెండు గంటలకు మించి కరెంటు పోతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గంటల పాటు విద్యుత్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులపాలవుతున్నారు. స్థానిక ఎలక్ట్రిసిటీ ఎఇ, లైన్‌మెన్‌లకు ఫోన్ చేసినా స్పందించడం లేదని, కొంతమంది అధికారులు అసలు ఫోన్ కూడా ఎత్తక పోవడాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చలికాలంలోనే విద్యుత్ కోతలు ఉంటుండడంతో ఇక రాబోయే వేసవిలో ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలనే అభిప్రాయాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. జంటనగరాల్లో 11 కేవీ సామర్థ్యం కలిగిన 2400 ఫీడర్లున్నాయని..ప్రతి ఏడాది నవంబరు, డిసెంబర్‌లలో మరమ్మతులు చేపట్టేవారని..ఎన్నికల కారణంగా జనవరిలో మరమ్మతులు కొనసాగుతున్నాయని అధికారులు చెప్పారు. ప్రతిరోజు 100 ఫీడర్స్ పరిధిలో కేవలం రెండు గంటలలోపు మాత్రమే విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

## క్రికెట్ పోటీల్లో పాల్గొని యువత ప్రతిభను ప్రదర్శించే అవకాశం

### మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్



ట్రోఫీలను ఆవిష్కరిస్తున్న మంత్రిపొన్నం,మాజీ ఎంపీ అంజన్‌కుమార్,సికింద్రాబాద్ డీసీసీ ప్రశిడెంట్ అనిల్‌కుమార్

బేగంపేట ఫిబ్రవరి 4,ప్రభాతవార్త : క్రికెట్ పోటీలలో పాల్గొనే యువత తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు.ఆదివారం నెక్లెస్ రోడ్డులో సికింద్రాబాద్ పార్లమెంట్ క్రికెట్ లీగ్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ యువత ఆటల్లో ఎక్కువగ పాల్గొనాలని,అలా పాల్గొన్నట్లైతే వారు శారీరకంగా ధృడంగా ఉంటారన్నారు. యువత సన్మార్గంలో నడవాలని, సమాజం పట్ల అవగాహన కల్గి ఉండాలని ఆయన సూచించారు.పెరుగుతున్న మత్తు చెడునుంచి బయటకు రావాలన్నారు.క్రీడలు శరీరానికి మాత్రమే కాకుండా మానసికంగా కూడా ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. క్రికెట్ పోటీలని నిర్వహిస్తున్న అనిల్‌కుమార్ కు అభినందనలు తెలియజేసారు.ఈ పోటీలలో సికింద్రాబాద్ పార్లమెం ట్ పరిధిలో ఉన్న ప్రతి నియోజకవర్గం నుంచి 40 నుంచి 50జట్లు పాల్గొంటున్నాయి.ఇందులో మొదటి విజేతగా నిల్చిన జట్టుకు 2లక్షల రూపాయల ప్రైజ్ మనీ,రన్నరప్‌కు లక్ష రూపాయలు ప్రైజ్ మనీని అందించనున్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తోపాటు మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్,సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు అనిల్‌కుమార్ యాదవ్,సనత్‌నగర్ నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## మనసు పారేసుకున్నాడు.. కానీ ఆమె ఒప్పుకోలేదు

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : ఓ ఉద్యోగినిపై మనసు పారేసుకున్న కంపెనీ సియావో.. జూమ్ మీటింగ్‌లో ఆ యువతిని చూశాడు.. అమెరికా నుండి ఇండియాకు వచ్చాడు. అతని వేధింపులు తట్టుకోలేక పిఎస్‌లో యువతి ఫిర్యాదు.. ఓయువతిని పొగడ్తలతో ముంచెత్తిన యువకుడు ఆమె కోసం ఇండియాకు వచ్చాడు. యువతికి వేధింపులు అధికం కావడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం అమీర్‌పేట్‌లోని ఒకపెనీలో హెచ్ఆర్ అండ్ లీగల్ మానేజర్‌గా యువతి(28) పనిచేస్తుంది. ఇన్‌ఫోగ్రావిట్ కంపెనీ సియివో టి.చంద్ర అమెరికాలో నివాసం ఉండేవాడు. సదరు యువతి ఇండియా మేనేజర్‌గా పనిచేస్తూ కంపెనీ వ్యవహారాలు జూమ్ మీటింగ్‌లను నిర్వహించేది.ఆఫీస్ జూమ్ మీటింగ్‌లలో సైతం ఆయువతి అందాలను పొగిడేవాడు చంద్ర. కంపెనీ బాస్ కావడంతో అతన్ని మందలించలేక పోయేది. దానిని అలుసుగా తీసుకున్న చంద్ర మరింతగా రెచ్చిపోయేవాడు. గత డిసెంబర్ 22వ తేదీన అమెరికా నుంచి హైదరాబాద్‌కు వచ్చేశాడు. అమీర్‌పేటలోని కార్యాలయంలో మీటింగ్ ఏర్పాటు చేశాడు. తన కంపెనీకి ఇండియా మేనేజర్‌గా పనిచేసే ఆ యువతిని తన పక్కనే కూర్చోబెట్టు కున్నాడు. తర్వాత నక్లెస్ రోడ్డులోని వాటర్ రెస్టారెంటుకు తీసుకువెళ్ళిన అతను తన మనసులోని మాటను బయట పెట్టాడు. అందుకు ఆమె తిరస్కరించి అక్కడి నుండి వెళ్ళి పోయింది. 5రోజుల పాటు ఆఫీసుకు సెలవు పెట్టింది. ఆతర్వాత జనవరి 8వ తేదీన డ్యూటీకి వచ్చిన యువతిని లైంగికంగా వేధించాడు. దీనితో జనవరి 12న తన ఉద్యోగానికి రాజీనామా చేసింది. రిలీవింగ్ లెటర్, ఎక్స్‌పీరియన్స్ లెటర్, జీతం, లీగల్ సర్వీసెస్, చార్జెస్, డ్యూస్, ఇవ్వాలని విన్నవించుకుంది. తన కోరిక తీరిస్తేనే ఇస్తానని కంపెనీ సియివో చంద్ర మొండికేయడంతో ఇక చేసేది లేక మధురానగర్ పోలీసులను ఆశ్రయించింది. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పి.వీరాస్వామి

## మాదిగలను ఒయూ విసిగా నియమించాలి

సైఫాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని పది విశ్వవిద్యాలయాల్లో వైస్-ఛాన్సలర్, రిజిస్ట్రార్ తదితర పోస్టుల భర్తీ విషయంలో మాదిగలకు జనాభా ప్రాతిపదికన తగిన న్యాయం చేయాలని బంధు సొసైటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేసింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిగలకు తీరని అన్యాయం చేసిందని, చివరికి మంత్రి వర్గంలో కూడా ప్రాతినిధ్యం కల్పించకుండా అన్యాయం చేసిందని, మాదిగల పట్ల కెసిఆర్ ప్రభుత్వం తీవ్రమైన వ్యతిరేకతను చూపించిందని సొసైటి ఆరోపించింది. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బంధు సొసైటి అధ్యక్షుడు పి.వీరాస్వామి, ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, ప్రొఫెసర్ వి.నతానీయేలు, వంశపాక నర్సింహ్మా, గ్యార శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ ముఖ్యంగా ఉస్మానియా విశ్వవిద్యాలయంకు, మరొక విశ్వవిద్యాలయంకు వైస్-చాన్సలర్స్‌గా మాదిగలను రిజిస్ట్రార్‌లుగా నియమించాలని ఆదే విధంగా డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్‌గా కూడా నియమించాలని కోరారు. రాష్ట్రంలో అత్యధిక జనాభ కలిగిన మాదిగలను వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఆకర్షించడానికి మాదిగ జనాభ ప్రకారం వారికి అన్ని రంగాలలో ప్రాతినిధ్యం కల్పించాలని వారు ప్రభుత్వంకు విజ్ఞప్తి చేశారు.

## ముదిరాజ్‌ల డిమాండ్ల సాధన కోసం పోస్టు కార్డుల ఉద్యమం

సైఫాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభ కలిగిన ముదిరాజ్ కులస్తులకు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ముదిరాజ్ చైతన్య వేదిక ఆదివారం పోస్టు కార్డుల ఉద్యమాన్ని ప్రారంభించింది. ఈ పోస్టు కార్డుల ఉద్యమాన్ని ఆదివారం బిసి సాధికారత సంస్థలో ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శివముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడిన ముదిరాజ్ కులస్తులను ప్రభుత్వం బిసి ఎ జాబితాలో చేర్చి విద్యా, ఉద్యోగ తదితర రంగాలలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. అలాగే నామినేటేడ్ పదవులు ఎంఎల్‌సి, ఛైర్మన్‌లు, డైరెక్టర్లు పదవుల్లో అవకాశం కల్పించాలని, తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జయంతిని, వర్ధంతిని ప్రభుత్వం అధికారపూర్వకంగా నిర్వహించి ఆయన విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పైన ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేదిక ప్రతినిధులు బ్రహ్మంముదిరాజ్, సురేష్, సాయికిరణ్, నీలం సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారం దూరమవడంతో కెటిఆర్ అసంబద్ధమైన వ్యాఖ్యలు

### కాంగ్రెస్ నేత రవిశేఖర్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : ప్రజల చేత, ప్రజాస్వామ్య బద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇంకా రెండునెలలు గడవక ముందే ఈ ప్రభుత్వం ఎక్కువ రోజులు వుండదని, త్వరలో కెసిఆర్‌ను ముఖ్యమంత్రిగా చూద్దాం అంటూ మాజీ మంత్రి కెటిఆర్ వ్యాఖ్యానించడంపై యూత్ కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి, కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. అధికారం దూరమవడంతో ఆయన అసంబద్ధమైన వ్యాఖ్యాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఐదేళ్లు పాలించడానికి స్పష్టమైన మెజారిటీ ఇచ్చారని గుర్తుచేశారు. కెటిఆర్ వ్యాఖ్యలు తెలంగాణ ప్రజలందరినీ అవమానించేలా ఉన్నాయని విమర్శించారు. దీనిని యావత్ తెలంగాణ ప్రజలు, ప్రజాస్వామ్యవాదులందరూ గమనించాలని కోరారు. మళ్లీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేద్దామనా? అని రవిశేఖర్‌రెడ్డి సూటీగా ప్రశ్నించారు. మా సహనాన్ని చేతగానితనంగా భావించవద్దని హితవుపలికారు. ఇలాగే చిల్లర మల్లరగా భావించి మాట్లాడితే చూస్తూ ఊరుకోమని రవిశేఖర్‌రెడ్డి హెచ్చరించారు.

## క్యాన్సర్ ఆసుపత్రి వద్ద సుఖి ఫౌండేషన్ సేవలు



బసవ తాకరం క్యాన్సర్ ఆసుపత్రి వద్ద రోగులకు ఆహారం పంపిణీ చేసిన సుఖీ ఫౌండేషన్ సభ్యులు

హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: నగరంలోని బంజారా హిల్స్‌లో గల బసవతాకరం క్యాన్సర్ ఆసుపత్రిలో రోగులకు సుఖీ సేవా ఫౌండేషన్ సంస్థ ఆదివారం నా డు ఆహార పదార్థాలను పంపిణీ చేసింది. ఆసుపత్రి నిర్వాహకులతో కలిసి సుఖీ సేవా ఫౌండేషన్ ప్రతినిధులు రోగులకు పలురకాల ఆహార పదార్థాలను, పళ్లను, దుస్తుల ను అందజేశారు. ఆసుపత్రితో పాటు బయట వుండే రోగులకు సైతం ఈ సంస్థ ప్రతినిధులు ఆహారాన్ని, దుస్తుల ను, పళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఛైర్మ న్ డాక్టర్ శంకర్ , సభ్యులు కిరణ్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## రసరమ్యం న్యాయవాది సంయుక్త కూచిపూడి రంగప్రవేశం



రవీంద్ర భారతి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : ప్రముఖ కూచిపూడి నాట్యపాఠశాల అభినయవాణి నృత్య నికేతన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రఖ్యాత నాట్యగురువు చావలి బాలాత్రిపురసుందరి శిష్యురాలు న్యాయవాది సంయుక్త కూచిపూడి రంగప్రవేశం రసరమ్యం, నవరసభరితంగా సాగి వీక్షకులను మంత్రముగ్ధులను చేసింది. సంయుక్త తన కూచిపూడి రంగప్రవేశాన్ని కళారత్న వెంపటి రవిశంకర్ నృత్య దర్శకత్వంలో ముత్తు స్వామి దీక్షితార్ స్వరపరిచిన మహాగణప తితో ప్రారంభించి ఊత్తుక్కడు సర్వపరిచిన జటాధార శంకర; జయదేవ గోస్వామి అష్టపది, క్షేత్రయ్య పదం, అన్నమాచార్య కీర్తన, రామానుజ అయ్యంగార్ థిల్లానా; చివరిగా మంగళం అంశాలను ఎంతో శృతిలయబద్ధంగా అద్భుత హావభావాలతో ప్రదర్శించి ఆహుతుల ప్రశంసలందుకుంది.

# రోగుల వాహనాలు మాయం

- ➢ గాంధీ ఆస్పత్రిలో ద్విచక్రవాహనాల చోరీలు
- ➢ తరచుగా మాయం అవుతున్న వాహనాలు
- ➢ పార్కింగ్ ఫీజు వసూల్ కోసమనే ఆరోపణ

సికింద్రాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చే రోగుల వాహనాలు మాయమవుతున్నాయి. ఖరీదైన వాహనాలు దొంగతనాలకు గురవుతుండడంతో వాహనదారులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోవడంతో గాంధీఆస్పత్రి అంటేనే జంకే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఆరేడు నెలల కిందటి వరకు వాహనాల దొంగతనాలు అప్పుడప్పుడు జరుగుతుండగా ఆరు నెలలుగా తరచుగా వాహనాలు దొంగతనాలకు గురవుతున్నాయి. చాలాసార్లు దొంగిలింపబడ్డ వాహనాల రికవరి పక్కనపెడితే కనీసం ఫిర్యాదులు స్వీకరించడానికి కూడా పోలీసులు ఇష్టపడడం లేదని ఆరోపణలు ఉన్నాయి. రెప్పపాటు కాలంలో వాహనాలు మాయం అవుతుండడంతో వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. రోగులను తీసుకొని హడావిడిలో వాహనదారులు ఎక్కడోచోట వాహనాలను పార్క్‌చేసి వైద్యం కోసం పరుగులు పెడుతున్నారు. కొన్నిసార్లు వాహనదారులు తాళాలు వేసింది, లేనిది కూడా చూసుకోలేని పరిస్థితిలో ఉంటారు. తాళాలు వేసిన వాహనాలు, తాళాలు వేయని వాహనాలు అనే తేడా లేకుండా దొంగతనాలకు గురవుతున్నాయి.

**ప్రతినెల ఐదారు వాహనాలు..** సికింద్రాబాద్ గాంధీఆస్పత్రి అంటేనే వాహనాల దొంగతనానికి అడ్డాగా మారిందని రోగుల బంధువులు ఆరోపిస్తున్నారు. రెప్పపాటు కాలంలో వాహనాలు మాయం అవుతుండడంతో రోగుల పరిస్థితి దారుణంగా తయారవుతోంది. ఇప్పుడే... ఇక్కడే పార్క్ చేశాం.. ఇంతలోనే బండి ఎత్తుకుపోయారని వాహదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ప్రతినెల వాహనాలు మాయం అవుతున్నా వాటి రికవరి మాత్రం సున్నాగా మిగులతోందని ఆరోపణలు వినిసిస్తున్నాయి. ప్రతినెల ఐదారు వాహనాల నుండి పది వాహనాల వరకు దొంగతనానికి గురవుతున్నాయని తెలుస్తోంది. అక్క డక్కడే ఉంటే సెక్యూరిటీ గార్డులను అడిగితే ఏమో మాకేం తెలుసని సమాదానం వస్తోందని వాహనదారులు చెబుతున్నారు. రోగులను ఆస్పత్రికి తరలించడానికి ఎక్కువగా ద్విచక్ర వాహనాలను వినియోగిస్తుంటారు. రోగులు మరీ ఇబ్బంది పడుతుంటే వారిని ఆటోలు, కార్లలో తరలిస్తుంటారు. ద్విచక్ర వాహనంపై వచ్చే రోగుల వాహనాలు ఎక్కువగా దొంగతనాలకు గురవుతున్నాయి. వీటి విషయంలో ఫిర్యాదులు స్వీకరించడానికి అధికారులు కూడా ఇష్టపడడం లేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు.

**కావాలనే దొంగిలిస్తున్నారా..** సికింద్రాబాద్ గాంధీఆస్పత్రిలో ద్విచక్రవాహనాలు తరచుగా దొంగతనాలకు గురవుతున్నాయి. వాహనాలు పార్క్ చేసిన రెప్పపాటు కాలంలోనే కనిపించకుండా పోతున్నాయి. వందలాధి వాహనాలు పార్క్ చేసి ఉండగా వాహనాల మధ్యలో ఎక్కడో పార్క్ చేసిన వాహనాన్ని దొంగిలిస్తున్నారని తెలుస్తోంది. ఎవరో పనిగట్టుకొని వాహనాన్ని దొంగిలిస్తున్నట్లుగా వాహనాలు దొంగతనానికి గురవుతున్నాయని వాహనదారులు చెబుతున్నారు. ఇదంతా కేవలం దొంగల పని కాకుండా ఎవరో కావాలని వాహనాలను దొంగిస్తున్నట్లుగా ఉందని వాహనదారులు అంటున్నారు. ఈ మధ్య కాలంలో వాహనాల దొంగతనాలు అధికంగా జరుగున్నాయని చెబుతున్నారు.

**పార్కింగ్ టెండర్‌లకోసమేనా..**

ఏడెనిమిది సంవత్సరాల కిందట గాధీఆస్పత్రిలో వాహనాల పార్కింగ్‌కు టెండర్‌లు ఉండేవి. అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం నగరంలోని అన్ని ప్రాంతాలలో పార్కింగ్ ఫీజు లను తొలగించింది. ఏడెనిమిది సంవత్సరాల కిందట వ్యాపార సము దాయాలు, సినిమా థియేటర్‌లు లాంటివాటిలో పార్కింగ్ ఫీజులు వసూల్ చేయకుండా నివారించింది. అయితే సినిమా థియేటర్‌లలో సినిమా థియేటర్‌లు ప్రేక్షకులు లేనిసమయంలో కనీసం పార్కింగ్ ఫీజు అయినా మిగులుతుందని ప్రత్యేకంగా పర్మిషన్ తీసుకు న్నట్లుగా సమాచారం. ఇలాంటి పరిస్థితిలోనే గాంధీఆస్పత్రిలో కూడా పెయిడ్ పార్కింగ్ తొలగించారు. గత కొన్ని రోజులుగా పార్కింగ్ కోసం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. గాంధీఆస్పత్రిలో వాహనాలు దొంగతనాలకు గురయితే పెయిడ్ పార్కింగ్ ఏర్పాటు జరుపుతారనే ఉద్దేశంతోనే ద్విచక్ర వాహనాలను పనిగట్టుకొని దొంగిలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతిరోజు వేలాధి వాహనాలు గాంధీ ఆస్పత్రిలోకి వస్తుంటాయి. ఇవే కాకుండా గాంధీఆస్పత్రి మెట్రోరైల్వే స్టేషన్‌కు కూడా వాహనాల పార్కింగ్ లేకపోవడంతో గాంధీఆస్పత్రిలో వాహ నాలను పార్క్ చేస్తున్నారు. ప్రతీరోజు రెండేవేల నుండి మూడు వేల వాహనాలు పార్క్ చేయబడుతున్నాయి. పెయిడ్ పార్కింగ్ పెడితే వాహానానికి పది రూపాయలు పెట్టినా ఎంత మిగులుతుందో అర్థం చేసుకోవచ్చు. ఇందుకోసం వాహదారులను బయపెడితే ఐడియా ఫలిస్తుందనే ఉద్దేశంతోనే వాహనాల దొంగతనం జరుగుతున్నట్లుగా వాహనదారులు చెబుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ తార్నాక డివిజన్ నూతన కమిటీ



తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ నాయకులకు పత్రాలను అందజేస్తున్న ఆదం సంతోష్ కుమార్, అమర్‌నాథ్ గౌడ్

తార్నాక, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ తార్నాక డివిజన్ నూతన కమిటీని డివిజన్ అధ్యక్షులు నేతికార్ బ్రహ్మజీ ఆదివారం ప్రకటించగా నియామకపు పత్రాలను కంటెస్టడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్, టిపీసీసీ కార్యదర్శి జీడీ అమర్ నాథ్ చేతుల మీదుగా అందజేశారు. తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా రొద్ద మహేష్ కుమార్, దొడ్ల పవన్‌కుమార్, ఇ.సూర్యప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా కూరెల్లి అనిల్ కుమార్ గౌడ్, కార్యదర్శులుగా తిరుపతి లాల్,డి. రాజేంద్ర ప్రసాద్, జి.శ్రీనివాస్, కొండం వెంకటేష్ ముదిరాజ్, లూథర్ లీ, ఎ.అశోక్, ఎండి.అబ్దుల్ నయిమ్, సంయుక్త కార్యదర్శులుగా దాసరి మోహన్, అనగందుల కృష్ణ, నాచెపల్లి విషాల్, బచ్చాల గోపాల్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మంచి నర్సింగ్‌రావు, కూరెల్లి బాల్‌రాజ్ గౌడ్, జకరి కుమార్, పోలంపల్లి నరేష్, బండారి ప్రదీప్, దండారి సంజయ్, బండారి సంజీవ, సంజయ్, కోషాదికారి ఎర్ర రాజు పాల్గొన్నారు.

## అద్వానికి భారత రత్న అవార్డు దక్కడం అభినందనీయం : నాగభూషణ్ రెడ్డి



సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద అద్వాని చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కంటోన్మెంట్ బిజెపి నేతలు నాగభూషణ్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: రాజకీయ కురువృద్ధుడు, బిజెపి అగ్రనేత ఎ.ల్.కె. అద్వాని సేవలను గుర్తించి అత్యున్నత పౌర పురస్కారమైన భారత రత్న ఇవ్వడం అభినందనీయమని కంటోన్మెంట్ బిజెపి నేతలు నాగభూషణ్ రెడ్డి, మహంకాలి జిల్లా అధ్యక్షుడు శ్యామ్ సుందర్ గౌడ్‌లు తెలిపారు. అద్వానికి భారత రత్న అవార్డు ప్రకటించినందుకు కంటోన్మెంట్ బిజెపి నేత నాగ భూషణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద ఎల్.కె.అద్వాని చిత్రపటానికి పాలాభిషేక వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కన్వీనర్లు నరి స్తింగ్ రావ్, విజయానంద్, నాయకులు సతీష్, టోపీ శంకర్, రాజమల్లేశ్, జగన్, దీన్ దయాల్, శివకుమార్ పాల్గొన్నారు.

## కుమ్మర సహకార సంఘం నూతన సంవత్సర కేలండర్ ఆవిష్కరణ



కుమ్మర సంఘం కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

తార్నాక, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: లాలాపేట్ కుమ్మర సహకార సంఘం ఆద్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కేలండర్ ఆదివారం సంఘం కార్యాలయంలో కుమ్మర సహకార సంఘం అధ్యక్షులు ఉప్పలంచి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పలంచి బాల్‌రాజ్, నాగయ్య, సలహాదారులు కుందన్ పల్ల వెంకటేష్, వీరన్నతో కలిసి కేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులస్థులందరు ఐక్యంగా ఉంటేనే ప్రభుత్వం ద్వార లభించే సంక్షేమ పథకాలు అమలు చేయించుకోవచ్చన్నారు. కులస్థులందరు సోధరాభావంతో ఉందరు కలిసి మెలిసి ఉండి సంఘం బలోపేతానాకి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి దాసరం మోహన్ కుమార్, కోశాధికారి ఉప్పలంచి రాజ శేఖర్, కార్యనిర్వాహకులు దేవరుప్పల వెంకటేష్, దుబ్బాక ఆంజనేయులు, రాజరత్నం, మఖ్మం పాటి ప్రసాద్ పాల్గొన్నారు.

### ఇద్దరు కుమారులతో

## తల్లి అదృశ్యం

మొదటి పేజీ తరువాయి..

ఈ సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల గ్రామానికి చెందిన భవాని, మహేష్‌లకు అనిరుధ్(5), అన్విత్(15.నెలలు) వయసున్న ఇద్దరు కుమారులు ఉన్నారు. మహేష్ ప్రైవేటు ఉద్యోగిగా పని చేస్తూ కుటుంబంను పోషిస్తున్నాడు. ఇటీవల ఇంట్లో తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మనస్థాపం చెందిన భవాని ఈ నెల ఒకటో తేదీన ఇంటి నుంచి తన ఇద్దరు కుమారులను తీసుకొని వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. మహేష్ భార్య బిడ్డలు కనిపించకపోవడంతో ఆందోళన చెంది పరిసర ప్రాంతాలు, బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ప్రయోజనం లేకపోయింది. భార్య, బిడ్డల అదృశ్యంపై నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా



అవంతి నగర్ తోట సంక్షేమ సంఘం అధ్యక్షునిగా గెలుపొందిన వెంకటేశ్వర్లుకు నియామక పత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారులు

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : ప్రతిరెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే కాలనీ ఎన్నికల్లో భాగంగా అవంతినగర్ తోట సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. బస్తీలో మొత్తం 338 ఓట్లు ఉండగా 327ఓట్లు పోలయ్యాయి. జి.వెంకటేశ్వర్లుకు 173ఓట్లు పోలవ్వగా కె.గోపాల్ చౌదరికి 154 ఓట్లు పోలయ్యాయి. 19ఓట్ల మెజారిటీతో జి.వెంకటేశ్వర్లు అవంతినగర్ తోట సంక్షేమ సంఘం అధ్యక్షునిగా గెలుపొందారు. కాలనీ అభివృద్దికి తమ వంతు కృషి చేస్తానని తనపై నమ్మకంతో కాలనీ వాసులు అమూల్యమైన ఓటు వేసి తనను అధ్యక్షునిగా గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కాలనీ సంక్షేమం కోసం అధికారుల స్థానిక శాసన సభ్యుల, స్థానిక ప్రజల సహాయ సహకారాలతో ముందుకు వెళతానన్నారు. వెంకటేశ్వర్లు గెలుపొందిన సందర్భంగా మాజీ కౌన్సిలర్ జిహెచ్ సత్యనారయణ, మాజీ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, మణికుమార్, సత్యనారాయణ, ఆయిలయ్య గౌడ్, తదితరులు అభినందించారు.

## ప్రాచీన చక్రవర్తుల వీరచరిత్రలు పదిలపరుచుకోవాలి

### తమిళనాడు పూర్వ గవర్నర్ పి.ఎస్.రామమోహనరావు



అమృతోదయంను ఆవిష్కరిస్తున్న రాంమోహనరావు, ఎంకె.రాము

నాంపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : తెలంగాణ జాతి శౌర్యప్రతాపాలకు తార్కాణంగా నిలిచిన ప్రాచీన చక్రవర్తుల వీరచరిత్రలు పదిలపరుచుకోవాలని, చారిత్రక నవలా చక్రవర్తి ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్ తాను రచించిన ప్రాచీన ముసునూరి చక్రవర్తులపై ప్రప్రథమ ప్రామాణిక చారిత్రక నవల అమృతోదయంలో అలనాటి చక్రవర్తులు ప్రోల యనాయుడు, కాపయ నాయుడు, రంగప్పనాయుడు, వినాయకదేవుడుల వీరచరిత్రను సమగ్రంగా వివరించారని తమిళనాడు పూర్వ గవర్నర్ పి.ఎస్.రామమోహనరావు అన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో రసమయి ఆధ్వర్యంలో అధ్యక్షుడు డా. ఎం.కె.రాము నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామమోహనరావు సభాధ్యక్షుడు డా. మేడసాని మోహన్, రచయిత ఎం.శివప్రసాద్, గౌరవ అతిథులు డా. ఈమని శివనాగిరెడ్డి, డా. కె.రవిశంకర్, కళారత్న ఎం.కె.ఆర్.ఆశాలత తదితరులతో కలిసి ముదిగొండ శివప్రసాద్ రచించిన అమృతోదయం చారిత్రక నవలను ఆవిష్కరించి, రచయితను ఘనంగా సత్కరించి ప్రసంగిస్తూ తెలుగువారికి ఆత్మగౌరవం, స్థయిర్యాలు చాలా ఎక్కువని ప్రోలయనాయుడు నుండి ఎన్.టి.రామారావు వరకు నిరూపించారని, ప్రోలయనాయుడు చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని అన్నారు.

## గంగపుత్రులకు అత్యధిక ప్రాధాన్యత



సికింద్రాబాద్ డిసిసి ప్రధాన కార్యదర్శి గుండు జగదీశ్‌బాబును సత్కరిస్తున్న గంగపుత్ర సంఘం ప్రతినిధులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: హైదరాబాద్ నగరంతో పాటు ముషీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నవమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆ పార్టీ సికింద్రాబాద్ డిసిసి ప్రధాన కార్యదర్శి గుండు జగదీశ్‌బాబు అన్నారు. ఆదివారం గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో చిక్కడపల్లి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ డిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గుండు జగదీశ్‌బాబుకు అభినందన సత్కార సభ జరిగింది. ముఖ్యఅతిథులుగా పాకా రవిప్రసాద్, గుండు సురేందర్, కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ పాకా జ్ఞానేశ్వర్ పాల్గొని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.వెంకటేశ్, పి.యాదగిరి, పి.రాజ్‌కుమార్, కె.రాజు, కె.శంకర్, ఎ.రమేశ్, కె.రాజు, పి.సుజాత, జి.ధనలక్ష్మి, సుమలత, జి.శివరంజనీ, కె.భారతి.పి.అనూరాధ, అంబటి సుజాత, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్కీడ్రా పేరిట ఘరానా మోసం

### లక్షలాది రూపాయలు వసూలు చేసిన నిందితులు.. ఫిర్యాదు చేసిన బాధితులు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: లక్కీ డ్రా పేరిట విలువైన వస్తువులను ఆశజూపి ప్రతి నెలా అమాయకుల నుండి నగదు వసూలు చేసి లక్షలాది రూపాయల మేరకు మోసం చేసిన ఓ వ్యక్తి ఉదంతం ఒకటి వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటన నగర శివార్లలోని మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్‌పెక్టర్ కాశీవిశ్వనాథ్ కథనం ప్రకారం మీర్‌పేట్ ప్రశాంతిహిల్స్‌లో డిఎంఎస్ ఎంటర్ ప్రైజెస్ పేరిట మదన్‌కుమార్‌గౌడ్ అనే వ్యక్తి 15 నెలలుగా లక్కీ డ్రా స్కీంను నిర్వహిస్తున్నాడు. నెల నెలా రూ.1100 చెల్లిస్తే 15వ తేదీన తీసే డ్రాలో విలువైన వస్తువులను గెలుచుకోవచ్చని ఒక సారి లాటరీలో వస్తువు వస్తే ఆ తర్వాత డబ్బులు కట్టనవసరం లేదంటూ ఆశజూపి వందలాది మంది నుండి లక్షల రూపాయలు వసూలు చేశాడు. ఈ నేపథ్యంలో మదన్ వద్ద పని చేసే సాయికృష్ణారెడ్డికి బాధితులు డబ్బులు చెల్లిస్తూ వస్తున్నారు. అయితే డ్రాలు తీయకపోవడంతో అనుమానం వచ్చిన బాధితులు ఫోన్ చేయగా మదన్ స్పందించలేదు. దీంతో తాము మోసపోయామని బాధితులు మీర్‌పేట్ పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఇన్స్‌పెక్టర్ కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో కేసు నమోదైంది. కాగా మోసపోయిన వారిలో దాదాపు వంద మందికి పైగా ఉన్నట్లు.. సుమారు రూ.40 లక్షల మేర మోసం జరిగిట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తెలిసింది. కేసు దర్యాప్తులో ఉంది.

## తండ్రి మరణాన్ని తట్టుకోలేని తనయ ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి..

ఫిబ్రవరి 1న అనారోగ్య సమస్యలతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో తండ్రి అంత్యక్రియలకు తల్లి ఇంటికి భర్త కటికిరెడ్డి రామకృష్ణారెడ్డితో కలిసి వెళ్ళి గత నాలుగు రోజులుగా ఉంటున్నది. తండ్రి పోయిన బాధలో ఆమె సరిగ్గా ఆహారం కూడా తీసుకోవడం లేదఅయితే ఆదివారం భర్త పని నిమిత్తం బయటకు వెళ్ళగా సంధ్యారాణి ఎవ్వరికీ చెప్ప కుండా తన ఇంటికి వెళ్ళి బెడ్రూంలో పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం తెలిసిన భర్త ఇంటికి వచ్చి భార్య మృతిపై మీర్‌పేట్ పిఎస్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




సత్యసాయి నిగామగమంలో జరిగిన గుజరాతీ ఎక్‌తా మహోత్సం సందర్భంగా సంస్కృతి కార్యక్రమాలో పాల్గొన్న గుజరాతీలు

## గవర్నర్ పదవికి గౌరవం తీసుకువస్తా

మొదటి పేజీ తరువాయి..

తనకు అన్ని విద్యార్థి సంఘాల వ్యక్తులతో,పార్టీల ప్రతినిధులతో పరిచయాలున్నా సిద్ధాంత పరంగానే పనిచేస్తూ వచ్చానని గుర్తుచేసుకున్నారు. ఎన్నడూ ఎవరితోనూ వ్యక్తిగతంగా తనకు ఎలాంటి ద్వేషం లేదన్నారు. రాజకీయాల్లోకి వస్తానని ఎప్పుడూ అనుకోలేదని, అనుకోకుండా రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. అనేకసార్లు ప్రధానమంత్రిని అపాయింట్‌మెంట్‌తో కలవాలని అనుకున్నా ఒక్కసారి కూడా కలవలేదని అన్నారు. త్రిపుర గవర్నర్‌గా నియామకం అయినప్పుడు టీవీల్లో వార్తలు చేసేవరకు తనకు తెలియదని, ప్రధానమంత్రి నరేంద్రమోది తనను గుర్తించి గవర్నర్‌గా బాధ్యతలు అప్పగించడం తాను అందించిన సేవలకు గుర్తింపేనని అన్నారు. దేశంలో చిన్న రాష్ట్రాల్లో త్రిపుర ఒకటని, అక్కడి పరిస్థితులు వేరన్నారు. అక్కడ బాల్యవివాహాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. డ్రగ్స్ వినియోగం ఎక్కువేనని అన్నారు. వైద్యం, విద్య హబ్‌గా త్రిపుర ఉందని పేర్కొన్నారు. గవర్నర్‌గా అందరూ గుర్తు పెట్టుకునే విధంగా తన కార్యక్రమాలను కొనసాగిస్తున్నానని తెలిపారు.భారత్ విద్యాసంస్థ చైర్మన్ సిహెచ్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఇంద్రసేనారెడ్డితో తనకున్న పరిచయాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ తిరుపతిరావు,ఎన్.రేణుకారెడ్డి, ఎన్.హరినాథ్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, పుట్ట పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని సి.హెచ్ వేణుగోపాల్‌రెడ్డి జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.

## నల్లపోచమ్మ ఆలయ నూతన కమిటీ నియామకం



ఆలయ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతున్న శ్రీనివాస్‌రెడ్డి

నిజాంపేట్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ రాజీవ్ గృహకల్పలోని శివాలయం, నల్లపోచమ్మ దేవస్థానాల చైర్మన్ కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఆలయ నూతన కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా పితాని శ్రీనివాసరావు, లక్ష్మణ్, జనరల్ సెక్రటరీగా ముద్దు కుప్పల కుమార్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా వరికుప్పల దశరథ, క్యాషియర్‌గా ముంగండ వెంకటేశ్వరరావు, వైస్‌ప్రెసిడెంట్‌గా రామచంద్రనాయక్, కమిటీ మెంబర్స్ సన్నీ రామోజీరావు, నర్మద, సరిత, హైమావతిలు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొత్త కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆలయ అభివృద్ధికి చేయవలసిన చేయవలసిన పనులపై దిశ నిర్ధేశం చేశారు.

## ఆరు గ్యాంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లోకి చేరికలు



నిజాంపేట్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రగతినగర్ 22, 23 డివిజన్ వాసులు వందమంది కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్‌రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా రమేష్, అరవింద్, వీరబాబు, టేకుల ప్రవీణ్‌రెడ్డి, మహేష్, శ్రీశైలంయాదవ్, రఫాత్, అమృతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ దిగ్విజయ్ ఊరేగింపు



చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో పూజలు నిర్వహిస్తున్న ఛత్రపతి శివాజీ ప్రతిష్టాన్ ప్రతినిధులు

చార్మినార్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో ఆదివారం ఛత్రపతి శివాజీ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది.ఛత్రపతి శివాజీ మహారాజ్ తన జీవిత కాలంలో ఫిబ్రవరి 4వ తేదీన గొల్కొండను సందర్శించారు. అందుకు గుర్తుగా ఆదివారం ఛత్రపతి శివాజీ మహారాజ్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో ప్రతినిధులు చార్మినార్ శ్రీ మహాలక్ష్మీ మందిరంలో ప్రత్యేక పూజలు నిర వ్వహించారు.అనంతరం అక్కడ నుంచి బేగంబజార్‌లోని భూమాత మందిరంకు చేరుకున్నారు.అక్కడ నుంచి శివాజీ మహారాజ్ దక్షిణ దిగ్విజయ్ ఊరేగింపును గోల్కొండ వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు డాక్టర్ భగవంతరావు, ఛత్రపతి శివాజీ ప్రతిష్టాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పిల్లల చదువు విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



చార్మినార్ ఏసిపి రుద్ర భాస్కర్ విద్యార్థికి ప్రశంసా సర్టిఫికేట్ ప్రధానం చేస్తున్న దృశ్యం

చార్మినార్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : తల్లిదండ్రులు తమ పిల్లల చదువు విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని చార్మినార్ ఏసిపి రుద్ర భాస్కర్ అన్నారు. ఉర్దూ మస్కాన్‌లో ఆదివారం జరిగిన మార్గదర్శక్ హైస్కూల్ వార్షికోత్సవంలో ఆయన పాల్గొన్నారు.వివిధ పోటీలలో గెలు పొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచి క్రమశిక్షణతో కష్టపడి చదవాలని ఆయన తెలియజేశారు. మార్గదర్శక్ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రేణుసోనీ,పాఠశాల డైరెక్టర్ బి.ఎన్.శెట్టి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎమ్మెల్యేను పరామర్శించిన ముప్పిడి గోపాల్

కంటోన్మెంట్,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కాలే యాదయ్య గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ సికింద్రాబాద్ లోని యశోధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్ ఆదివారం ఎమ్మెల్యే యాదయ్యను పరామర్శించి ఆయన ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

LOST

★ I, Thumati Anwesh Reddy S/o T. Anil Kumar Reddy, R/o H.No.16-2-75/ A/48/1, Malakpet, HYD, T.S. While i was travelling in Bus from Dilsukhnagar to Malakpet Near Super Market, I lost my Original Indian Passport Vide Number: X8350084. If anyone found Contact: 7396877273.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD.
O.S. No. 1558 of 2014
Between :
Rampalli Naresh ...Plaintiff
AND
Rampalli Suresh and others ...Defendants
To,
4. Smt.Anitha,
D/o. Late R.V. Ramesh,
W/o Mahesh, Aged : 40 years,
Occ: Household, R/o H.No. 6-3-224, MGIH Colony, Near Gandi Maisamma, New Boiguda Road, Sec'bad-500080.
Please take notice that the above named Plaintiff has filed the above suit against R.Suresh & others for partition and in the said suit he got filed I.A No 18/2023 to implead you and others and same was allowed and you have been added as defendant no.4 and you are intentionally and deliberately avoiding to receive summons send from this court and as such the Hon'ble court was pleased to order paper publication against you and the above case is posted to 14-2-2024 for your appearance kindly appear before the above court on the above said date at 10:30 A.M. by person or through a pleader failing which the Hon'ble court will decide the matter on merits.
// BY ORDER OF THE COURT //
M/S. A. CHANDRA SHEKAR
T. Abhishek Singh
Advocates & Associates
# 14-10-151, Lower Dhoolpet, Hyderabad. Cell: 939 130 1466 6303937822

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT: SECUNDERABAD
O.S.No. 150 OF 2024
Between:
1. Smt.Ameenjung Jagjeet Kaur, W/o Late Sri.Sardar Gurmukh Nihal Singh, Aged about 66 years, Occ: House wife
2. Balwinder Singh, S/o Late Sri.Sardar Gurmukh Nihal Singh. Aged about 42 years, Occ:Nill
3. Sardarni Poonam Kaur, D/o Late Sri. Sardar Gurmukh Nihal Singh. Aged about 40 years, Occ: House wife
4. Sardar Ameenjung Kulwinder Singh, S/o Late Sri.Sardar Gurmukh Nihal Singh. Aged about 37 years, Occ: Pvt.Job
All 1 to 4 are R/o. H.No.8-3-228/71, Rahamath Nagar, Yousuf Guda, Hyderabad, TS-45. ...Plaintiffs
AND
1. The Tahasildar, Khairathabad Revenue Mandal, Khairathabad, Hyderabad,T.S.
2. All concerned. ...Defendants
Please take notice that the above Plaintiffs are filed in O.S.No. 150 Of 2024 before this Honble court for declaring themselves as the legal heirs of Late Sardar Gurumukh Nihal Singh Ameenjung who has expired on 21-12-2021. If any Objections/Claims from any party may present before the above said Honble court on 15-02-2024 at 10.30 A.M. through an advocate or personal presence . If no claims is filed before the Honble court the matter will be decided as per law.
(BY Order Of the Court)
B. NARASIMHULU
ADVOCATE
H.No.7-1-309/42, B.K.Guda, S.R.Nagar, Hyderabad38
Cell.9399915369

NOTICE
IN THE COURT OF THE HON'BLE IV SENIOR CIVIL JUDGE; CITY CIVIL COURT; AT :: HYDERABAD
O.S.NO. 583 OF 2022
BETWEEN:
Mr. Y. Venkateswara Rao ...Plaintiff.
AND
Mr. N. Naveen Kumar and another ...Defendants.
To,
Mr. N. Naveen Kumar,
S/o Satyanarayana Rao,
Aged about: Major,
Occ: Business, R/o Flat No.201, Nayani Villa, 232A, MLA Colony, Road No.12, Banjara Hills, Hyderabad-34.
(Defendant No.1)
Sir,
Please take notice that the above named plaintiff has filed the above said suit O.S.No. 583/2023 for recovery of money and the said matter is posted on 26.02.2024 for the purpose of your appearance in the matter. Hence you are hereby requested to appear before the above said court on 26.02.2024 at 10.30 a.m either in person or through an advocate, otherwise, the matter will be decided in your absence.
//BY ORDER OF THE COURT//
P.S. SAI BABU
Advocate



శామీర్‌పేట గ్రామపంచాయతీ వద్ద పోస్టర్‌ను ఆవిష్కరించిన ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి శివబాబు

## 8న కార్మికుల నిరసన ర్యాలీ

**శామీర్‌పేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త** మాస ఐఎఫ్‌టియు పిలుపు మేరకు ఈ నెల 8వ తేదీన కార్మికుల నిరసన ర్యాలీ జరుగుతుందని కార్మికులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి శివబాబు కోరారు. ఆదివారం శామీర్‌పేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్మికుల నిరసన ర్యాలీ విజయవంతం కోసం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ నెల 8న ఓఎంసి నుంచి కేంద్ర లేబర్ ఆఫీస్ వరకు కార్మికుల నిరసన ర్యాలీ జరుగుతుందన్నారు. కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు నిర్ణయించి ఇవ్వాలని, 8గంటల పని దినాన్ని అమలు చేయాలని అన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించటానికి కార్మికుల నిరసన ర్యాలీ జరుగుతుందన్నారు. 8న ఆల్ ఇండియా వర్కర్స్ రెసెస్టెన్స్ డే సందర్భంగ నిరసన ర్యాలీ జరుగుతుందన్నారు. అందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అదే విధంగ ఈ నెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎం.శ్రీకాంత్, మండల నాయకులు జి.నాగరాజు, కార్మికులు ఎన్.కమలమ్మ,డి.కమలమ్మ, ఎన్.సుగుణ, ఎన్.సంతోష, ఎన్.రాములమ్మ, కె.సుగుణ, కె.భారతి, ఎం.కళావతి పాల్గొన్నారు.

## కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన జ్ఞానమాల కార్యక్రమం



కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జ్ఞానమాల కార్యక్రమం జరిగిన దృశ్యం

**కీసర, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం కీసర మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జ్ఞానమాల కార్యక్రమం జరిగింది. జ్ఞానమాల కార్యక్రమ అధ్యక్షులు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో జ్ఞాన మాల కార్యక్రమం జరిగింది. దీనిలో కీసర పోలీస్ ఇన్స్‌పెక్టర్ వెంకటయ్య పాల్గొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గొప్పతనాన్ని, విద్య అవసరాన్ని వివరించారు. సమాజంలో అసమానతలు తొలగాలంటే అందరు చదువు కోవాలని, జ్ఞానంను పొందాలన్నారు. ఎస్ఐ రాజశేఖర్, ఎస్ఐ నాగరాజులు మాట్లాడుతూ యువత మేల్కొనాలని, ఐక్యతతో ఉండాలని ప్రజల్లో చైతన్యం తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు బక్కాని కుమార్, వేణుగోపాల్, శ్యామ్, కె.సంతోష్, ఎం.నవీన్, బి.అంజనేయులు, జి.సుదాకర్, కె.శంకరయ్య, ఎంపిటిసి కిరణ్‌ప్రవీణ్‌జ్యోతి, మాజీ సర్పంచు గంగి మల్లేశ్, మాజీ ఎంపిటిసి కె.మల్లేశ్, డి.అంజనేయులు మాజీ ఉపసర్పంచు రాజలింగం, వివిధ పార్టీల నాయకులు, కీసర ట్రస్ట్‌బోర్డు సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

## మన గుండె పదిలంపై అవగాహన

### -బిజెపి నేత పులిమామిడి రాజు

**సదాశివపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మన గుండె పదిలంపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణం లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అప్పటి వరకు ఆరోగ్యం గా అందరితో కలిసి ఉంటూ అప్పటికప్పుడు గుండెపోటుకు గురై నిండు ప్రాణాలను వదులుకుంటున్న సంఘటనలు నిత్యం చూ స్తూ, వింటూ ఉన్నామని విచారం వ్యక్తం చేశారు. ఆధునిక కాలంలో అనారోగ్యకరమైన జీవన శైలి కారణంగానే గుండెపోటు లు వస్తున్నట్లు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గుండెను ఆరోగ్యంగా ఉంచుకుకోవడం, జబ్బులు దరిచేయకుండా చూ సుకోవడం ప్రతి ఒక్కరికి అవసరం అన్నారు. మధ్యానికి, సిగరే టుకు దూరంగా ఉండటం, ఆరోగ్య కరమైన ఆహారం తీసుకోవ డం, నిత్యం కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించ డం, బరువు తగ్గడం, రక్త పోటు అదుపులో ఉంచుకో వడం, కొల స్ట్రాల్ పెరగకుండా చూసుకోవడం, రక్తంలోగ్లూకోజును తగ్గిం చుకో వడం లాంటి విషయాల్లో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అంతకు ముందు కార్యక్రమాని కి ముఖ్యఅ తిథిగా హాజరైన పులిమామిడి రాజును ఘనంగా సత్కరించారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రజలు

**జహీరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**

జహీరాబాద్ పట్టణంలో ఉజ్వల్‌రెడ్డి ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ ఏ చంద్రశేకర్ ప్రారంభించారు. పట్టణంలోని శాంతినగర్ నెంబర్ 5 పాఠశాల ఆవరణలో కిమ్స్, గ్లోబల్ ఐ ఆసుపత్రులచే వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానిని పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి చేరుకున్న 1150 మందిని జనరల్ వైద్యులు, కార్డియాలజీ, గౌనకాలజిస్ట్, ఆర్థోపెడిక్, పిడియాట్రిక్, కంఠ వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను, సలహాలను అందచేశారు. కార్యక్ర మంలో డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, యన్ఎస్‌యుఐ నాయకులు, ఉజ్వలన్న యువసేన నాయకులు పాల్గొన్నారు.

## చందంపేట వాసికి డాక్టరేట్

**చిన్నశంకరంపేట,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:**

చిన్నశంకరంపేట మండలం చందంపేట గ్రామానికి చెందిన వేదశ్రీకి శుక్రవారం నాడు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను అందించింది. చందపేట గ్రామ వాసి అయిన వేదశ్రీ ఉస్మానియా విశ్వవిద్యాలయం లిటరేచర్ ఆఫ్ హిందీ పీహెచ్ డిని పూర్తి చేయగా గౌరవ డాక్టరేట్‌ని అందించింది. వేదశ్రీ 2002వ సంవత్స రంలో పదవ తరగతి గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియేట్‌ను చిన్నశంకరంపేటలోన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తి చేసుకుంది. అనంతరం ఉన్నత చదువులకు హైదరబాదుకు వెళ్లి ఉస్మానియా యూనివర్సీటీలో ఎంఎ, పిహెచ్‌డీని పూర్తి చేసింది. ఈ సందర్భంగా పదవతరగతి పూర్వ విద్యార్థులు ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాగరాజు, సత్యనారాయణ, ప్రసాద్, జ్యోతి, శిరీష తదతరులు పాల్గోన్నారు.

# క్రీడలతో శారీరక మానసిక ఉత్సాహం

## క్రీడలతో పాటు చదువులోనూ ముందుండాలి

**శామీర్‌పేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

క్రీడలతో మానసిక ఉత్సాహం లభిస్తుందని, విద్యార్థులు క్రీడలతో పాటు చదువులోనూ ముందు ఉండాలని స్పోర్ట్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ కూరపాటి రాజశేఖర్ పేర్కొన్నారు. విద్యార్థులు ప్రధానంగ క్రమశిక్షణ కీలకమని ఆయన అన్నారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హకీంపేట్ స్పోర్ట్సు స్కూల్‌లో మేడ్చల్ జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. పోటీలు హోరాహోరీగ కొనసాగాయి. ఆ తరువాత ప్రతిభచాటిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ పోటీల్లో సుమారు 200మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ స్పోర్ట్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ కూరపాటి రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి సుమారు 200మంది విద్యార్థులు అండర్ 8,10,12 అండ్ 14బాల బాలికలు ఈ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. విద్యార్థి దశ ఎంతో ప్రాముఖ్యమైందని, క్రీడలకు మొదటి మెట్టు అని, ఉపాధ్యాయులు సూచనలతో క్రమశిక్షణతో పాటు క్రీడలు, చదువులోనూ రాణించాలన్నారు. విద్యార్థికి కావాలసిన శారీరక మానసిక ఉత్సాహం లభిస్తుందన్నారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 10వ తేదీ నుంచి కొత్తగూడెంలో జరిగే 12వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో మేడ్చల్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని ఆయన అన్నారు.



హకీంపేట్ స్పోర్ట్సు స్కూల్‌లో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు పాల్గొన్న విద్యార్థులు

పోటీల్లో పాల్గొనే విద్యార్థులు మేడ్చల్ జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని ఆయన సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ సోలాపూర్ స్వాములు, భూపాలపల్లి జిల్లా అసోసియేషన్ కార్యదర్శి సమ్మయ్యలు విద్యార్థులకు సూచించారు. క్రీడల తరువాత విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అసోసియేషన్ వైస్‌ప్రసిడెంట్ ప్రభుదాస్, జాయింట్ సెక్రటరీ అశోక్, దయాల్, వీరశేఖర్, రవి, మణికంఠ, హర్షవర్ధన్‌రెడ్డి, సురేందర్, శ్యాంసుందర్, తల్లిదండ్రులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు మృతి

### రైలు కింద పడి యువకుడు, రైలు నుంచి కింద పడి మహిళ

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** రైలు కింద పడి ఓ సాఫ్ట్‌వేర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ సమీపంలో రైలు పట్టాల మృతదేహం పడి ఉందని సమాచారం రావడంతో సికింద్రాబాద్ జిఆర్‌పి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. దాదాపు 25 నుంచి 30 సంవత్సరాలు కల్గిన యువకుడు రైలు పట్టాలపై తలపెట్టి పడుకోవడంతో రైలు వెళ్లగా మృతదేహం రెండు ముక్కలుగా తెగిపోయింది. మృతుని వద్ద లభించిన సెల్‌ఫోన్ ఆధారంగా వివరాలు సేకరించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా రెపల్లెకు వ్యక్తిగా గుర్తించారు. మృతుడు మోహిత్ కాగా హైదరాబాద్ కెపిహెచ్‌బిలోని హస్టల్‌లో ఉంటూ సాఫ్ట్‌వేర్ కోర్సు నేర్చుకుంటున్నా డని ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సీ ఉందని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుతున్నామని జీఆర్‌పీ పోలీసులు తెలిపారు.

### రైలు నుంచి కింద పడి..

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు రైలు నుంచి కింద పడి ఓగుర్తుతెలియని మహిళ మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో జరిగింది. ఘట్‌కేసర్ సమీపంలోని అంకుశాపూర్ వద్ద రెండు రైలు ట్రాక్‌ల మధ్య మహిళ చనిపోయి ఉందని సమాచారం రావడంతో సికింద్రాబాద్ జీఆర్‌పీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శవాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. దాదాపు 35 నుంచి 40 సంవత్సరాలు కల్గిన ఓ గుర్తుతెలియని మహిళ గుర్తుతెలియని రైలు నుంచి ప్రమాదవశాత్తు జారి పడి మృతిచెందనదని వారు తెలిపారు. మృతురాలు 5.2 అడుగుల ఎత్తు ఉంటుందని, చామనచాయ, గవదపైన, చాతిపైన కాలిన మరకులు ఉన్నాయని, ఎర్రటి చుడిదార్, తెల్లటి పూల పైజామ ధరించి ఉందని ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని, మృతురాలి వివరాలకు సికింద్రాబాద్ జీఆర్‌పీ పోలీసులను సంప్రదించాలని వారు సూచించారు.



దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగిన దృశ్యం

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త** దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1994-1995 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగ జరుపుకున్నారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 30వ ఏట ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగ జరుపుకున్నారు. దీనిలో సుమారు 70మంది పూర్వ విద్యార్థులు పాల్గొని నాటి 30ఏళ్ల కిందటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాటి ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను నాటి పూర్వ విద్యార్థులు ఘనంగ సన్మానించి వారి ఆశీస్సులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నాటి ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్‌రెడ్డి, బాపురెడ్డి, హన్మంత్‌రావు, మల్లారెడ్డి, నర్సింహ్మారెడ్డి, ఉమాదేవి, స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలేశ్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు..

## తిరుపతిరెడ్డిని కలిసిన పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి4,ప్రభాతవార్త :** కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జీ తిరుపతిరెడ్డి నివాసంలో మెట్లకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఆదివారం జయకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బొంరాస్‌పేట్ మండలం మెట్లకుంట పీఏసీఎస్ చైర్మన్ పదవి కాంగ్రెస్‌పార్టీ హస్తగతం చేసుకోవడంతో పార్టీ ఇంచార్జీని సీఎం సోదరుడు తిరుపతిరెడ్డిని కలవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సిములుగౌడ్,మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు వెంకట్‌రాములు గౌడ్, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు అంజిల్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి,రాంరెడ్డి,మల్లేష్ తదితరులు పాల్గోన్నారు.



తిరుపతిరెడ్డిని కలిసిన పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ

## ప్రశాంతంగా ముగిసిన సిఓ ఈసెట్ 2024



సిఓ ఈసెట్ 2024 ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న రంగారెడ్డి, హైదరాబాద్ ప్రాంతీయ సమన్వయాధికారి డాక్టర్ శారదా వెంకటేష్

**మొయినాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో ఇంటర్మీడియట్‌లో ప్రవేశాల కోసం ఆదివారం నిర్వహించిన సిఓ ఈసెట్ 2024 ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 4211 మంది విద్యార్థులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో దరఖాస్తు చేసుకోగా 4026 మంది (96 శాతం) అభ్యర్థులు హాజరయ్యారు. ప్రధాన ఆచార్యులు, వివిధ అధ్యాపకుల సమిష్టి నిర్వహణతో కేటాయించబడిన అన్ని కేంద్రాలలో పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని రంగారెడ్డి, హైదరాబాద్ ప్రాంతీయ సమన్వయాధికారి డాక్టర్ శారదా వెంకటేష్ తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు వికారాబాద్ జిల్లాలోని పెద్దేముల్, కోకట్ పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి వసతులను, పరీక్ష నిర్వహణ ఏర్పాట్లును పరిశీలించారు.

## టోర్నమెంట్‌తో క్రీడా నైపుణ్యం వెలికితీత



విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్

**మేడ్చల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు టోర్నమెంట్‌లో ఎంతో దోహతపడుతాయని పలువురు నాయకులు అన్నారు. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈశ్వరచంద్ర ఫౌండేషన్ సౌజన్యంతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రీడల వలన కలిగే లాభాలను అదే విదంగా క్రికెట్ ఆట వల్ల కలిగే లాభాలను తెలియజేస్తూ యువతను ఉత్తేజపరిచారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొనగా అందులో గెలుపొందిన జట్టుకు రూ 15 వేల బహుమతి, రన్నర్‌గా నిలిచిన జట్టుకు రూ. 5 వేల బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోమారం రమణారెడ్డి, మేడ్చల్ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు రవి ముదిరాజ్, మాజీ సర్పంచ్ రేణుక భగవాన్ దాస్, నాయకులు మురళీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాల్‌కల్ కస్తూర్బాలో వాయిస్ 4 గర్ల్

### పాఠశాల స్పెషలాఫీసర్ రూబీనా పర్వీన్

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో హర్ వాయిస్ కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ రూబీనా పర్వీ న్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ తెగల పిల్లలకు నాణ్యమైన విద్య ను అందించడానికి ఎన్‌జిఒ వాయిస్ 4 గర్ల్స్‌ను స్థాపించారని, పాఠశాలలో 10 రోజుల పాటు హర్ వాయిస్ క్యాంపులు నిర్వ హిస్తున్నామన్నారు. శిబిరంలో బాలికలు యుక్త వయసు, రుతు క్రమ ఆరోగ్యం, ప్రాథమిక హక్కులు, హింస గుర్తించి తెలుసు కుంటారన్నారు. సంస్కృతి, సమాజం నిర్దేశించినట్లుగా బలం, అందం, లింగం యొక్క ప్రమాణాలను ఆత్మపరిశీలన చేసుకో వడానికి ప్రోత్సాహిస్తారన్నారు. విద్యార్థినులకు సరైన జ్ఞానం, నైపుణ్యాలను అందించినప్పుడే అమ్మాయిలు తమ జీవితాలను, వారి చుట్టూ ఉన్న వ్యక్తులను మార్చగలగుతారన్నారు. కార్యక్ర మంలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## పెద్ద చెల్మెడలో ముదిరాజ్ మహాసభ

**మునిపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**

మండలంలోని పెద్ద చెల్మెడ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పొలిట్‌బ్యూరో సభ్యులు బానిసన నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ముదిరాజ్ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా బానిస నారాయణ మాట్లాడుతూ ముదిరాజ్ మత్స్యకారులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని విచారం వ్యక్తం చేశారు. ముదిరాజ్‌ల ప్రధాన వృత్తి చేపల పెంపకమని గుర్తు చేశారు. వానా కాలంలో చేప పిల్లలను చెరువులోకి వదలాల్సి ఉండగా కాలం పోయాక చేపపిల్లలను వదిలితే అవి ఎలా ఎదుగుతాయని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు ఎలాంటి సబ్సిడీ వాహనాలు అందించలేదని విచారం వ్యక్తం చేశారు.

## సర్పంచ్‌ని ఘనంగా సత్కరించిన సంకేపల్లి యువకులు



సంకేపల్లి గ్రామ సర్పంచ్ ఎన్కేపల్లి ఇందిర లక్ష్మణ్‌ను ఘనంగా సన్మానించిన గ్రామ యువకులు

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** సంకేపల్లి గ్రామ సర్పంచ్ ఎన్కేపల్లి ఇందిర లక్ష్మణ్ తన ఐదేళ్ల పాలన విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా గ్రామ యువకులు తోకల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం ఇందిర లక్ష్మణ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తోకల శేఖర్, జంగ రాజు, తోకల పరమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రషర్లను మూసివేయాలి

### -బ్లాస్టింగ్ బాధితుడిని ఆదుకోవాలి

### -సిపిఎం జిల్ల కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

**కంది, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఎర్దనూర్ గ్రామ శివారులోని గుట్టల్లో జిఐ ర్యాంక్ క్రషర్‌ను మూయించేయాలని, యాజమన్యాంపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. బ్లాస్టింగ్ మూలంగా గాయపడిన ఎర్దనూర్ గ్రామానికి చెందిన రమావత్ భీముడును ఆదివారం సిపిఎం నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ నిరుపేద రైతు రమావత్ భీముడిపై బ్లాస్టింగ్ రాళ్లు పడటంతో గాయాలకు గురయ్యాడని, రైతు భీముడు కుటుంబానికి క్రషర్ యజమాని 50లక్షల రూపాయలు నష్టపరిహారంగా చెల్లించాలన్నారు. భీముడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వినతి చేశారు. గ్రామ శివారులో క్రషింగ్ కొనసాగుతుంటంతో రైతులు తమ వ్యవసాయ పొలాల్లో పనులు చేసుకోలేక పోతున్నారని విచారం వ్యక్తం చేశారు. క్రషింగ్‌ను మూసివేసి, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని జయరాజు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శ్రీనివాషన, నాయకులు కృష్ణ, శంకర్ పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి



ఘట్‌కేసర్‌లో రాజ్యాంగపీఠికపై ప్రమాణం చేస్తున్న నారాయణ, అరుణ్‌కుమార్ తదితరులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని యువత జ్ఞానవంతులు కావాలని రజక సంఘం అధ్యక్షులు పొట్లచెరువు నారాయణ అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 147వ వారం నిత్య పూలమాళ కార్యక్రమం నిర్వహించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ రజక సంఘం అధ్యక్షులు పొట్లచెరువు నారాయణతో పాటు సభ్యులు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. పిబిఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నారాయణ మాట్లాడుతూ యువకులు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయాలన్నారు. ఘట్‌కేసర్‌లో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని నెలకొల్పేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈసందర్భంగా పిబిఐ, రజకసంఘ సభ్యులతో అరుణ్‌కుమార్ భారత రాజ్యాంగ పీఠికపై ప్రమాణం చేయించారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, గంగపుత్ర సంఘం అధ్యక్షులు కట్కూరి నర్సింగ్‌రావు, నాయకులు ఉట్కూరి అశోక్‌గౌడ్, పగిడి అంజయ్య, ఎం.యాదగిరి, ఎ.సుందర్, పొట్లచెరువు శరత్, ఎస్.బాబు, కె.మహిపాల్, బి.గణేశ్‌గౌడ్, ఎస్.కృష్ణంరాజు, ఈ.విష్ణు, జి.సచిన్, జె.అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అభివృద్ధి పనులకు జడ్పీచైర్మన్ ప్రారంభోత్సవాలు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలో సోమవారం అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎంపిపి వై.సుదర్శన్‌రెడ్డి, ఎంపిడిఓ వై.అరుణలు తెలిపారు. జిల్లా పరిషత్ నిధులతో పూర్తి చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు మేడ్చల్ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఉదయం 10:30 గంటలకు మర్రిపల్లిగూడ, మాదారం, ఎదులాబాద్ గ్రామాల్లో ప్రారంభోత్సవాలు ఉంటాయని అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని వారు కోరారు.

## అన్నారం సర్పంచ్,వార్డు సభ్యులకు సన్మానం



సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానిస్తున్న గ్రామస్థులు

**కొడంగల్,ఫిబ్రవరి 4ప్రభాతవార్త** మండల పరిధిలోని అన్నారంలో పదవి కాలం ముగిసిన గ్రామ సర్పంచ్ టి.అనితపకీరప్పతో పాటు వార్డు సభ్యలను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు.ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామస్థులు సర్పంచ్ అనిత,ఉపసర్పంచ్ ప్రహ్లాద్‌రెడ్డిలతో పాటు వార్డు సభ్యులను శాలువా,పూలమాలలతో సన్మానించారు. ఈసందర్భంగా పలువురు గ్రామపెద్దలు మాట్లాడుతు గడిచిన 5 సంవత్సరాల్లో సర్పంచ్ అనిత అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు.గ్రామాభివృద్ధిలో సర్పంచ్ సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సేవలు చిరస్మరణీయం

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** ఉద్యోగులు తమ పదవీ కాలంలో చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి భీమ్ భరత్ అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఇటీవల పదవీ విరమణ చేసిన తలారి యాదయ్య సన్మాన కార్యక్రమం ఆదివారం జన్వాడ గ్రామ పరిధిలోని పెద్దమ్మ దేవాలయంలో నిర్వహించారు. భీమ్‌భరత్ ఆయనకు పూలదండతో సత్కరించారు. అంతకు ముందు ఆయన పెద్దమ్మ దేవాలయంలో పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు మైసయ్య, మాజీ సర్పంచ్ అయిలయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు ఉదయ్ మోహన్‌రెడ్డి, జంగయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఇంటింటికి రాములోరి ప్రసాదం

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**

ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యలోని శ్రీ రాముల వారి ప్రసాదాన్ని మండలంలోని ఇంటింకి భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పంపిణి చేస్తున్నారు. అయోధ్య నుంచి పైడి ఎల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఝరాసంగం మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి మహారాజ్ ఆశ్రమానికి శ్రీరాము ల వారి ప్రసాదం సరఫరా కాగా పంపిణి కార్యక్రమాన్ని ఆశ్రమ పీఠాధిపతులు 108 వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ (అప్పగారు), మహంత్ డాక్టర్ సిద్దేశ్వర స్వామిలు జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాలకు పంపిణి చేశారు. శ్రీ రాములోరి ప్రసాదం మండలానికి చేరుకోగా ఆయా గ్రామాలకు బిజెపి నాయకులు సరఫరా చేయగా గ్రామాల్లో పార్టీ నాయకు లు, హిందు సమాజం అభిమానులు ఇంటింటికి తిరుగతూ ప్రసాదాన్ని పంపిణి చేశారు.

## ఎంఎన్ఆర్ కళాశాలలో న్యాయ అవగాహన సదస్సు

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవంను పుర ష్కరించుకుని ఎంఎన్ఆర్ కళాశాలలో న్యాయ అవగాహన సద స్సును నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి మాతురి గిరిజ ప్రియదర్శిని హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా న్యాయమూర్తులు మాతురి గిరిజ ప్రియదర్శిని, ప్రభాకర్ రావులు మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా న్యాయం అం దించడానికి, ఆడవారికి విద్యార్థినులకు కావాల్సిన న్యా సహాయం అందించేందుకు న్యాయ సేవాధికార సంస్థ సిద్దంగా ఉంటుందన్నారు. ఉచితంగా న్యాయ సహాయం అందుకునేం దుకు బాధితులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయానిన సంప్రదించాలన్నారు. మహిళలు అన్ని చట్టాలపై అవగాహన పొంది ఉండాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. గృహ హిం స, వరకట్న నిషేద చట్టం, ఫోక్సో చట్టం, మహిళ సాధికారత చట్టాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో అదరపు జిల్లా న్యాయ మూర్తులు సుదర్శన్, సునీత రవీంద్రారెడ్డి, జిల్లా ఎస్పి సిహెచ్ రూపేష్ చెన్నూరి, అదనపు కలెక్టర్ మాధురి, ఎంఎన్‌పికళాశాల వైస్ చైర్మన్ రవివర్మ, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వి మహేష్, సీనియర్ సివిల్ జడ్జీలు రాధకృష్ణాచౌహాన్, హనుమం తరావు, జూనియర్ సివిల్ జడ్జీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దత్త భక్తులకు ఘనంగా స్వాగతం

**జహీరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** హైద్రాబాద్ నుంచి మహారాష్ట్రకు బయలు దేరిన శ్రీ దత్తాత్రేయ స్వామి భక్తులకు జహీరాబాద్‌లో జాతీయ రైతు నేత, బిజెపి నాయకులు, సామాజిక ఉద్యమ కారుడు ఢిల్లీ వసంత్ తన బృంధం సభ్యులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. పట్టణ శివారులోని పస్తాపూర్ అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పాద యాత్రీకులకు ఢిల్లీ వసంత్ బృంధం పాదపూజ చేసి మంగళ హారతి అందించి ప్రసాద వితరణ చేశారు.